జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

సంపుటి 16 సంచిక 85 విశాఖపట్నం | శుక్రవారం 17 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# గృహ నిర్మాణ శాఖపై జగన్ సమీక్ష..



అమరావతి : సామాన్యుల సొంతింటి కలను సాకారం చేసేలా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోంది. అందులో భాగంగా అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు సీఎం జగన్. టిడ్కో ఇళ్ల నిర్మాణంపై కూడా రివ్యూ నిర్వహించారాయన. టీడ్కో ఇళ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించారు సీఎం జగన్. ఏపీ గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించారు సీఎం జగన్. హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్ల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అక్టోబర్‌లో మహిళలకు 7లక్షల 43వేల ఇళ్లను అందించింది. వచ్చే ఫిబ్రవరి నాటికి మరో 5 లక్షల ఇళ్లను పూర్తి చేసే దిశగా గృహనిర్మాణ శాఖ చర్యలు చేపట్టింది. నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని.. జగనన్న కాలనీల్లో మెరుగైన మౌలిక సదుపాయాలకల్పన విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. ఎప్పటికప్పుడు నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు సీఎం జగన్.ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే వాటి సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలన్నారు . కరెంట్, తాగునీటి సరఫరా, సోక్‌పిట్స్ వున్నాయా?లేవా అనే అంశాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆదేశించారు సీఎం. టిడ్కో ఇళ్ల నిర్మాణంపై కూడా రివ్యూ నిర్వహించారాయన. టిడ్కో ఇళ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించారు సీఎం జగన్. నిర్మాణాలు పూర్తిచేసుకున్న ప్రతి ఇంటినీ ఆడిట్ చేయాలి. సదుపాయాలు ఉన్నాయా? లేవా? చెక్ చేయాలి. ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహించాలని అధికారులకు సూచించారు సీఎం. మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు. గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, సంబంధిత ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎన్నికలే టార్గెట్‌గా స్పీడు పెంచుతోన్న వైసీపీ..

## బస్సు యాత్రలతో పార్టీ శ్రేణుల్లో జోష్..




అమరావతి: ఏపీలోని మూడు ప్రాంతాల నుంచి మొదలైన సామాజిక సాధికార బస్సు యాత్రల్లో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొంటున్నారు వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలు. ఏపీ ప్రభుత్వ విధాన నిర్ణయాల్ని జనంలోకి తీసుకెళ్తున్నారు. ప్రధానంగా.. జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరిగిన మేలును వివరిస్తున్నారు. ఇక.. రెండో దశలో రెండో రోజు.. విజయనగరం జిల్లా రాజాం, అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గాల్లో బస్సుయాత్రలు నిర్వహించారు వైసీపీ నేతలు. రాజాం ఎమ్మెల్యే కంభాల జోగులు ఆధ్వర్యంలో జరిగిన బస్సుయాత్రలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ముందుగా బొద్దాంలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించి.. బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం.. రాజాం బస్సు యాత్ర బహిరంగ సభలో ప్రసంగించారు వైసీపీ ప్రజాప్రతినిధులు. ఈ సందర్భంగా.. వచ్చే ఎన్నికల్లో పొరపాటు చేస్తే మళ్ళీ రాష్ట్రం దోపిడీ దొంగల చేతిలోకి వెళుతుందని.. అందుకే.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ఏపీ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం. ఇంటికో జాబు ఇస్తామని చెప్పిన చంద్రబాబు.. స్కిల్ డెవలెప్‌మెంట్ పేరుతో యువకుల జేబులు కొట్టేశారని ఆరోపించారు. మరోవైపు.. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సుయాత్ర కొనసాగింది. రావులపాలెంలో మీడియా సమావేశం నిర్వహించిన వైసీపీ నేతలు.. అక్కడి నుంచి ఎనిమిది కిలోమీటర్ల మేర బస్సు యాత్ర చేశారు. అనంతరం.. కొత్తపేట సెంటర్ బహిరంగ సభలో పాల్గొన్నారు. నాలుగున్నరేళ్లలో మంచి చేస్తేనే ఓటెయ్యామని ప్రజల్ని అడుగుతున్న నేత సీఎం జగన్ అన్నారు మాజీ మంత్రి కన్నబాబు. టీడీపీ, జనసేన పార్టీలు.. ఏపీలో ఒకలా, తెలంగాణలో మరోలా వ్యవహరిస్తూ.. ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నాయని మండిపడ్డారు. మొత్తంగా.. ఏపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలు కొనసాగుతున్నాయి. విడతల వారీగా డిసెంబర్ నెలాఖరికి 175 నియోజకవర్గాల్లోనూ బస్సు యాత్రలు పూర్తి కానున్నాయి.

# చీకటి చట్టం రద్దుకు ముఖ్యమంత్రి ఉద్యమించాలి

## రాయలసీమ సాగునీటి సాధన సమితి



కర్నూలు: రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్. రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై ఎన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒడంబడిక పూర్వపరాలను సమగ్రంగా వివరించారు. అనంతరం బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 70 సంవత్సరాల కాలంలో శ్రీబాగ్ ఒడంబడిక లోని అనేక హక్కులు సాధించినట్లుగా సాధించి తిరిగి పోగొట్టుకున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాలు చేసిన కార్యక్రమాల పర్యవసానంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తున్నాం అని శాసనసభలో ప్రకటించిన విషయం ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసారు. న్యాయ రాజధాని, న్యాయ సంబంధమైన అనేక కార్యాలయాలను, రాయలసీమ కరువు నివారణ పథకం కింద అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతూ శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని పాలకులు ప్రకటనలు చేసిన విషయాన్ని వివరించారు. శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతామని కర్నూలు కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం(మిగతా 2లో..)

# చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్




అమరావతి : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు కొనసాగాయి. సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కౌంటర్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు ముగియడంతో.. ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

# ఉత్తరప్రదేశ్‌లో రైలు ప్రమాదం



ఇటావా: ఉత్తరప్రదేశ్‌లోని ఇటావాలో రైల్లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఢిల్లీ నుంచి సహర్సా వెళ్తున్న వైశాలి ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్6 కోచ్ బోగీలో గురువారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో 11 మంది ప్రయాణికులను సైఫాయ్ మెడికల్ కాలేజీకి, ఎనిమిది మంది ప్రయాణికులు ప్రధాన కార్యాలయంలోని డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ప్రభుత్వ ఉమ్మడి ఆసుపత్రిలో చేరారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదే ఇటావాలో బుధవారం సాయంత్రం ఢిల్లీ నుంచి దర్భంగా వెళుతున్న రైలులోని మూడు బోగీల్లో మంటలు చెలరేగాయి. వీటిలో ఒక స్లీపర్ కోచ్, రెండు జనరల్ బోగీలు ఉన్నాయి. ఈ ఘటనలో ఎవరికీ పెద్దగా గాయాలు కాలేదు. 12 గంటల్లోనే రెండు ప్రమాదాలు జరగడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీలో ఆధార్ అథెంటికేషన్ ద్వారా జీఎస్టీ తక్షణ రిజిస్ట్రేషన్.. నిర్మలా సీతారామన్



తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జి ఎస్ టి తక్షణ రిజిస్ట్రేషన్ ను ఆధార్ అథెంటికేషన్ ద్వారా చేసుకునే అవకాశాన్ని అమలు చేస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. తిరుపతిలోని ప్రసార భారతి సమీపంలో రూ. 36.11కోట్ల వ్యయంతో ఆరు అంతస్తులతో నిర్మించనున్న తిరుపతి సీజీఎస్టీ కమిషనరేట్ కార్యాలయ భవన నిర్మాణానికి ఈరోజు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆమె ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తిరుపతి చాలా పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రదేశమని, తిరుమల వేంకటేశ్వరుడు ఏడుకొండల వాడు కొలువైన ప్రాంతమని, నేడు తిరుపతి సిజిఎస్టీ కమిషనరేట్ (జీఎస్టీ భవన్) కు భూమిపూజ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ నూతన భవనం నిర్మితం అయితే ఏడాదికి 63 లక్షల రూపాయలు ఆదా అవుతుందన్నారు. తిరుపతి సిజీఎస్టీ కమిషనరేట్ పరిధిలో తిరుపతి, చిత్తూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి, కడప అన్నమయ్య జిల్లాలు ఉన్నాయని, సుమారు 57,173 జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరం ఒక్క జీఎస్టీ టాక్స్ కలెక్షన్లలో రూ. 8264 కోట్లుగా ఉందని, ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నాటికి రూ. 5019 కోట్లు వసూళ్లు చేశారని, గత సంవత్సరాలను గమనిస్తే ఇది మూడు వందల శాతంగా వృద్ధి ఉందని తెలిపారు. దీనికి ప్రధానంగా ఇక్కడ ఉన్న ప్యాసింజర్ వాహనాల తయారీ పరిశ్రమలు, ఆటోమోటివ్ బ్యాటరీ పరిశ్రమలు, సిమెంట్ పరిశ్రమలు ప్రధానంగా కాంట్రిబ్యూట్ చేస్తున్నాయని తెలిపారు. శ్రీసిటీ పరిశ్రమల కాంట్రిబ్యూషన్ కూడా ఒక ముఖ్య కారణం అని పేర్కొన్నారు. కేంద్ర జీఎస్టీ కౌన్సిల్ పైలట్ ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్ కు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద ఆధార్ అథెంటికేషన్ ద్వారా జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఇన్స్టెంట్ గా చేసుకునే వీలుగా ఒక పైలట్ ప్రాజెక్ట్ కేంద్రం నుండి మంజూరు అయిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సిటిజన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు చేసుకోవాలని, (మిగతా 2లో..)



## ఏపీలో ఆధార్ అథెంటికేషన్ ద్వారా జీఎస్టీ తక్షణ రిజిస్ట్రేషన్.. నిర్మలా సీతారామన్

(మొదటి పేజీ తరువాయి)

ఆ సెంటర్లలో సూక్ష్మ మధ్య తరగతి పరిశ్రమలు, చిన్న చిన్న బిజినెస్ చేసుకుంటున్న వారు వారి డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే ఇన్స్టెంట్ గా 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ చేసి సర్టిఫికేట్ పొందవచ్చునని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ఆధార్ బేస్డ్ అతెంటికేషన్ సిటిజన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రెవెన్యూ సెక్రెటరీ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ నిజాయితీగా పన్నులు చెల్లిస్తున్న వారికి అండగా ఉండాలని, పన్ను ఎగవేత చేసే వారిపట్ల కటినంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో దొరికిన దోషులపై ఇన్వెస్టిగేషన్ వేగవంతం, ప్రాసిక్యూషన్ చేయాలని సూచించారు. సిబిఐసి చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలు పరిశీలిస్తే 54 నూతన భవనాల ప్రతిపాదనలకు 2200 కోట్లు మంజూరు అయిందని, 9 ప్రతిపాదనలకు స్టాఫ్ క్వార్టర్స్, వాటి నవీకరణకు చెందినవి రూ. 640 కోట్లు మంజూరు జరిగిందనీ అవి వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నూతన కార్యాలయాల భవనాలు, సిబ్బంది, అధికారుల నివాస క్వార్టర్ లు ఏర్పాటు కోసం, ట్రైనింగ్ సెంటర్ల కోసం పెద్ద ఎత్తున కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిధులు కేటాయించి ఎంతో నిబద్ధత చాటుకున్నారనీ, భవన నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.నూతనంగా నిర్మించనున్న తిరుపతి సిజీఎస్టీ కమిషనరేట్ ఆడియో విజువల్ ఏవి ని ప్రదర్శన తిలకించారు. అనంతపురం జిల్లా పాలసముద్రం వద్ద నేషనల్ అకాడెమీ ఆఫ్ కస్టమ్స్, డైరెక్ట్ అండ్ ఇండైరెక్ట్ టాక్సెస్, నార్కోటిక్స్ భవనం పూర్తి స్థాయిలో అయినదని తెలిపారు. ఏడిజి సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ రేంజ్ శిశిర్ భన్సాల్ మాట్లాడుతూ త్వరలోనే వెంకటేశ్వర స్వామి నెలకొన్న తిరుపతి జిల్లాలో నిర్మితమవుతున్న ఈ భవనాన్ని దైవత్వం ఉట్టి పడేలా అన్ని వసతులతో నిర్మాణం చేపడతామని తెలిపారు.

# విజయమే పరమావధిగా టిడిపి - జనసేన ఐక్య పోరాటం



నూజివీడు, నవంబర్ 16, ప్రజాపాలన ప్రతినిధి: సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగాలని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ బర్మా ఫణి బాబు, నియోజకవర్గ పరిశీలికులు బొడ్డు వేణుగోపాలరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మరీదు శివరామకృష్ణ లు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన పార్టీ నేతల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో మోసపూరిత హామీలను ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు నేడు ప్రజల్ని ఏ మార్చేందుకు మరోసారి కుయుక్తులు పన్నుతున్నారన్నారని అన్నారు. ఒకే ఒక్క రూపాయికి అక్క చెల్లెమ్మలకు సొంత ఇంటి కల నెరవేరుస్తారని వైసిపి అధినేత జగన్, స్థానిక శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు హామీ ఇచ్చి తుంగలో తొక్కినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చాక అలాట్మెంట్ లెటర్లని పట్టాలని చివరికి రుణాలని లబ్ధిదారులను ఈ ఎమ్మెల్యే సమావేశాలు పెట్టి మాయం చేసాడన్నారు. ఇప్పుడు లబ్ధిదారుల నుండి తీసుకున్న రుణాలకుగాను వారికి బ్యాంకుల నుండి నోటీసులు వస్తుంటే మాట మాత్రం మాట్లాడని నాయకుడు ఎమ్మెల్యే అవ్వడం శోచనీయమన్నారు. చింతలపూడి ఎత్తిపోతలను నిలిపివేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులను కడగండ్ల పాలు చేసిందని దీనిపై కనీసం మాట్లాడని వ్యక్తి కి రైతులు గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. వరుసగా కరోనా పరిస్థితులు, చీడపీడలతో మామిడి రైతు నష్టపోతుంటే కనీసం పంట నష్టపరిహారం పై ప్రశ్నించని వ్యక్తి నేడు ఏపీకి జగన్ అవసరం అంటూ ప్రజల ముందుకి వస్తున్నారని జగన్ ఎందుకు అవసరం లేదో చెబుతూ అధికార పార్టీ నాయకులను నిలదీసేందుకు జనసేన - తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో స్థానిక వైసిపి నాయకులు ఇసుక, మట్టి అమ్మకాలలో పేదలను దోచుకున్నారని స్థానిక నాయకుల అవినీతిని పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధికార పార్టీ దోపిడీలను తెలియజేయాలన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో నకిలీ ఓట్లను చేర్చడం ద్వారా అధికారంలోకి రావాలని అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ముసాయిదా ఓటర్ల జాబితాలో అనర్హులు ఉంటే సదరు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఓట్ల తొలగింపు, చేర్పుల్లో పారదర్శకత ఉండేలా చూడాలన్నారు. ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, టిడిపి యువనేత అట్లూరి వెంకట రవీంద్ర లు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నూజివీడుకు పర్యటన నిమిత్తం వస్తుంటే రోడ్లు కూడా వేయలేని దుర్భర స్థితిలో స్థానిక నాయకులు ఉన్నారని దుయ్యబట్టారు. నిత్యం ఆర్భాటంగా ప్రచారాన్ని కొనసాగించే అన్ని సంక్షేమ పథకాలలో ఏ ఏటి కా ఏడు అర్హులను తొలగించుకుంటూ వస్తున్నారని, ఈ మేరకు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలలో జగన్ పాలన పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ప్రజా పాలన కోసం ఎదురుచూస్తున్నట్లు హర్షధ్వానాల మధ్య తెలిపారు. జై టిడిపి - జనసేన ఐక్యత, లాంగ్ లివ్ టిడిపి - జనసేన సమైక్యత అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అట్లూరి రవీంద్ర, నూతక్కి వేణుగోపాలరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి ప్రసాద్, ముసునూరు రాజా, మరిడి చిట్టి బాబు, జగ్గవరపు వెంకట్ రెడ్డి, సంగీతరావు, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలి



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ లోని చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ కార్యాలయంలో చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ను సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ,విజయవాడ నగర పూర్వ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్ ,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రా ర్ ప్రొఫెసర్ ఎన్ .రంగయ్య కలిసి ఆంధ్రప్రదేశ్ లో ఓటర్ల జాబితా స్వచ్ఛమైనదిగా రూపొందించాలని కోరారు . ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం వాలంటీర్లు ,వార్డు సచివాలయ సిబ్బంది ల నేతృత్వంలో ఓటరు జాబితా రూపొందిస్తున్నారని వీరిలో అత్యధికలు అధికార పార్టీ కార్యక్రమాలలో మరియు ప్రభుత్వ కార్యక్రమాలలో కలగాపులకంగా పనిచేస్తున్నారని తద్వారా ప్రజాస్వామ్యం జయప్రదం కావటానికి, ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగటానికి అవకాశం ఉండదని తెలిపారు .ఫారం 7 పూర్తి చేస్తూ అనేక ఓట్లను తొలగిస్తూ అవకతవకలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. ఫారం 7 ద్వారా ఒక ఓటర్ ను తొలగించేటప్పుడు తప్పనిసరిగా ఆ ఓటర్కి నోటిసు ఇవ్వాలని వారి దృష్టికి తీసుకొని వచ్చిన తర్వాతనే ఓట్లు తొలగించాలని కోరారు .ఈ విషయమై సిటిజెన్స్ ఫర్ డెమొక్రసీ ఇప్పటికే సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయటం జరిగిందని నెంబర్ అయిందని వారి దృష్టికి తీసుకువెళ్లారు . మరో వైపు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి కూడా ఆంధ్రప్రదేశ్లో ఓటర్ల చేర్పులు మార్పుల్లో జరుగుతున్న పాలను వారి దృష్టికి కూడా లేఖ రూపంలో తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే ఒక కార్యక్రమాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావడం కోసం చేసిన ఒక పెద్ద ప్రయత్నం గా వారి దృష్టికి తీసుకొస్తూ ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారనీ తెలిపారు. రాజకీయ పార్టీ కార్యక్రమానికి ప్రభుత్వ కార్యక్రమాలకు తేడా లేకుండా ఈ రాష్ట్రంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేయడమైనది .చీఫ్ ఎలెక్ట్రోల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా స్పందిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా ఒక లెటర్ రాసిందని వారికి త్వరలో సమాధానం తెలియజేస్తామని ,క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని ఇప్పటికే వాలంటీర్ లను ఎన్నికల విధుల్లో వినియోగించుకోరాదని పదేపదే చెప్పడం జరిగిందని ,సచివాల సిబ్బంది విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు.

# టిడిపి-జనసేన ఇన్చార్జిలకు వైసిపి నేతల స్ట్రాంగ్ వార్నింగ్

**ఎమ్మెల్యే బలరామ్ హయాంలోనే చీరాల నియోజకవర్గ అభివృద్ధి**

**రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం**

**అవినీతిని నిరూపించాల్సిందేనని ఓపెన్ ఛాలెంజ్, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాల్సిందే**

**టిడిపి జనసేన కలిసి వచ్చినా ఒరిగేదేమీ లేదు**

**ఎవరు ఎవరిని తరిమి కొడతారో ఐదు నెలలలోనే తేలుతుంది**



చీరాల, నవంబర్ 16, ప్రజాపాలన : చీరాల నియోజక వర్గ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లపై, టిడిపి ఇన్చార్జ్ ఎం.ఎం.కొండయ్య, జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, వారికి వైసీపీ నేతలు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.చీరాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వైసిపి నేతలు మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి, కేవలం నాలుగేళ్లలో ఎమ్మెల్యే బలరామ్ హయాంలోనే, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ పర్యవేక్షణలో, చీరాల నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ ను అత్యధిక మె జార్టీతో గెలిపించి, ముఖ్యమంత్రి జగన్కు గిఫ్ట్ గా అందజేస్తామన్నారు. అవినీతిని నిరూపించాల్సిందేనని ఓపెన్ ఛాలెంజ్ చేశారు. దమ్ముంటే మున్సిపల్ ఆఫీస్ కి వచ్చి, నిరూపించాలని సవాల్ విసిరారు. టిడిపి-జనసే న కలిసి వచ్చినా ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. గతం కన్నా అత్యధిక మెజార్టీతో చీరాలలో వైసిపి గెలిచేది ఖాయమని, ఎవరు ఎవరిని తరిమి కొడతారో, ఐదు నెలలలోనే తేలుతుందన్నారు. వ్యాఖ్యలు వెన క్కి తీసుకోవాల్సిందేనని, నోళ్ల అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని, హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, చీరాల పట్టణపార్టీ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, గుంటూరు మాధవరావు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, సర్పంచ్ కందేటి రమణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా ట్రేడ్ యూ నియన్ అధ్యక్షులు సల్లూరి అనిల్, ఆర్బికె చైర్మన్ కావూరి రమణా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ బత్తుల అనిల్, మల్లెల లలిత రాజశేఖర్, పొత్తూ రి సుబయ్య, కలవకూరి యానాదిరావు, షేక్ సుభానీ, యాతం మేరీ బాబు, కోలా శివ, కోడూరి ప్రసాద్ రెడ్డి, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, మామి డాల రాములు, చిలుకోటి శ్రీను, తలకాయల సుధీర్, వాసిమల్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి చట్టం రద్దుకు ముఖ్యమంత్రి ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి)

అంతా గత సంవత్సరం డిసెంబర్ లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని , గత సంవత్సరం నవంబర్ 16 న వై సి పి ఊరూరునా శ్రీబాగ్ ఒడంబడిక దినోత్సవాన్ని నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసారు.కానీ శ్రీబాగ్ ఒడంబడికతో చేపట్టాల్సిన పాలనా వికేంద్రీకరణలో భాగంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిగా విస్మరించి నేడు శ్రీబాగ్ ఒడంబడిక రోజును కూడా పూర్తిగా విస్మరించి, మొఖం చాటు వేసారని దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు.వీటిని విస్మరించడంతోపాటుగా గత నెల ఆరో తారీఖున కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన గెజెట్ నోటిఫికేషన్ ద్వారా రాయలసీమకు తరతరాలుగా ఉన్న నీటి హక్కుల్లో కోత విధిస్తూ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని తీవ్రంగా విమర్శించారు.ఈ చట్టం అమలౌతే రాయలసీమలో కృష్ణ నదిలో నీళ్లు ఉన్నప్పటికీ, సాగునీటి హక్కులు హరించుకుపోవడం వలన, ఆకాశం వైపు చూసి జొన్న లేదా కొర్రలో వేసుకోనే దుస్థితి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు . ఈ దుస్థితి నుండి బయటపడడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాలకులపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ అంశాలపై బాల ఈశ్వర రెడ్డి, పి డి ఎస్ యు రాంబాబు, అడ్వకేట్ శంకరయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాజశేఖర్, వాల్మీకి సంఘం అధ్యక్షులు పులికొండన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆత్మకూరు రవీంద్ర, రాజా విక్రమ్, ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత ఎజిఎం శివనాగి రెడ్డి తదితరులు మాట్లాడుతూ సాగునీటి సాధన సమితి చేపట్టే ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమాలలో పాల్గొని రాయలసీమ హక్కులను నిలబెట్టడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్న కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ఉపసంహరణకు ముఖ్యమంత్రి రాజకీయ దౌత్యం చేసి చట్టాన్ని నిలుపదల చేయాలని సభ డిమాండ్ చేసింది. చీకటి చట్టం రద్దుకు ముఖ్యమంత్రి కార్యాచరణ చేపట్టకపోతే సభా అభిప్రాయం మేరకు డిసెంబర్ మొదటి వారం నుండి ప్రతి వారం ఒక్కొక్క మండల కేంద్రంలో రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించాలని కార్యాచరణ రూపొందించారు.సంతజుటూరు కృష్ణారెడ్డి సభలో తీర్మానాలను ప్రవేశపెట్టారు. సభికుల ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించిన తీర్మానాలను సభికులకు చదివి వినిపించారు. ఈ సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి రచించిన ..నీటి అవగాహనే రాయలసీమకు రక్ష..అనే పుస్తకాన్ని నంద్యాల జిల్లా నుండి వచ్చిన రైతులు, రైతు నాయకులు, విద్యార్థి నాయకులు, అనేక ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ బహిరంగ సభకు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రైతులు, విద్యార్థులు, నంద్యాల పుర ప్రముఖులు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు. సాగునీటి సాధన సమితి కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి వందన సమర్పనతో కార్యక్రమం ముగిసింది.

# సాధారణ మరియు స్లీపర్ తరగతి ప్రయాణీకుల సంఖ్యలో గణనీయమైన వృద్ధిని నమోదుచేసిన దక్షిణ మధ్య రైల్వే





సికింద్రాబాద్ : దక్షిణ మధ్య రైల్వే వివిధ వర్గాల ప్రయాణికులకు సేవలందించడంలో ముందంజలో ఉంది. జోన్ పరిధిలో అధిక సంఖ్యలో ప్రయాణికులకు రైలు సేవలను అందించడానికి, కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం, ప్రత్యేక రైళ్లను నడపడం, అదనపు స్టాపేజ్లు మరియు కోచ్ల సంఖ్య పెంపుదల వంటి అనేక చర్యలను చేపట్టింది. దీని పర్యవసానంగా, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల విభాగంలో గణనీయమైన వృద్ధిని సాధించింది మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనగా 2023-24 అక్టోబర్ వరకు సాధారణ మరియు స్లీపర్ తరగతి ప్రయాణీకుల సంఖ్యలో పెరుగుదలను నమోదు చేసింది.దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో మొత్తం 15.75 కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని అందించింది. ఇది జోన్ మొత్తం ప్రయాణికుల సంఖ్యలో 90.9%. ఇందులో జనరల్ %డ% స్లీపర్ కోచ్లలో ప్రయాణించిన వారి సంఖ్య 14.32 కోట్లు మరియు ఎసి కోచ్లలో ప్రయాణించిన వారి సంఖ్య 1.43 కోట్లు . ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే జోన్లో నాన్ ఏసీ కోచ్లలో 1.01 కోట్లు మరియు ఏసీ కోచ్లలో 27 లక్షల అదనపు ప్రయాణికులు రాకపోకలు సాగించారు. దక్షిణ మధ్య రైల్వే గమ్యస్థానాల వారీగా మరియు పండుగల వంటి ప్రత్యేక సందర్భాలలో ప్రయాణీకుల అధిక డిమాండ్ ఉన్న మార్గాలను నిరంతరం పర్యవేక్షిస్తోంది. దీని ప్రకారం, వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే రోజుకు 664 రైళ్లను నడిపింది. రోజు వారీగా నడపబడుతున్న మొత్తం రైళ్లలో, 349 మెయిల్/ఎక్స్ ప్రెస్ రైళ్లుబీ 209 ప్యాసింజర్ ప్రత్యేక రైళ్లు మరియు 106 ఎమ్.ఎమ్.టి.ఎస్. రైలు ఉన్నాయి. భారతీయ రైల్వేలు జాతీయ స్థాయిలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా రోజుకు 10,748 రైళ్లను నడుపుతోంది. సాధారణ మరియు స్లీపర్ క్లాస్ కోచ్లలో మొత్తం 372 కోట్ల మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థలాలకు చేరవేసింది. అదే సమయంలో 18.2 కోట్ల మంది ప్రయాణికులు ఏసీ కోచ్లలో ప్రయాణించారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోల్చినప్పుడు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ వరకు 38 కోట్ల మేర ప్రయాణికులు నాన్ ఎసి కోచ్లలో (సాధారణ %డ% స్లీపర్) మరియు 3.1 కోట్ల మేర ప్రయాణికులు ఎసి కోచ్లలో అదనంగా ప్రయాణించారు

## గ్రంథాలయ చరిత్రపై పలు ఉపన్యాసాలు



గుడివాడ : గ్రాంథాలయల ఏర్పాటు కోసం ఎంతో మంది త్యాగదానులు కృషి వల్లే నేడు ఎంతో మందికి గ్రాంథాలయల ద్వార విజ్ఞానం కల్గుతుందని మాజీ గ్రంథాలయ అధికారి దుగ్గిరాల అనందబోస్ అన్నారు. గురువారం షా గులాబ్ చంద్ ప్రధమశ్రేణి శాఖ గ్రంథాలయములో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో 3వ రోజు గ్రాంధాలయలకోసం కృషి చేసిన అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరు నాగభూషణం, వెలగా వెంకటప్పయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావుల చిత్రా పటాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనతరం బాలబాలికలకు దేశభక్తి గీతాల పోటిలు నిర్వహించారు. ఈ కారక్రమంలో పి.వి రాఘవాచారి గ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ, తెలుగుభాష వికాస సమితి అధ్యక్షులు డి అర్.బి.ప్రసాద్, గ్రంధాలయ సిబ్బంది టి.ప్రవల్లిక, ఆశాజ్యోతి, సునీత, తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్‌లోని గ్రంధాలయంలో గ్రంధాలయం వారోత్సవాలు సందర్బంగా స్థానిక రాజేంద్రనగర్‌లో విద్యార్ధులకు వ్యాసరచన పోటిలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్.ఆర్ రంగనాథన్, గ్రంథాలయధికారి పి.శాంతి, నిర్వహులు అట్లూరి తిరుమలరావు, గుర్రం వెంకటేశ్వరరావు, వై.సరోజ. సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మోసాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలి: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : వైసిపి పాలనలో ప్రజలు ఏవిధంగా నష్టపోయారు ప్రతి ఒక్కరికి తెలియజేయాలసిన బాధ్యత ప్రతి కర్యక్రర్తపై ఉందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో జనసేన నాయకులతో కలసి బాబు షురిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనతరం కవుతరం గ్రామం శ్రీ గౌతమేశ్వరస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న సామూహిక అయ్యప్ప స్వాముల ఇరుముడి మహొత్సవంలో పాల్గొని, తదనంతరం జరిగిన అన్న సంతర్పణ అనతరం జనసేన నాయకులతో రామేయే కాలంలో ఏ విధంగా కార్యక్రమలు నిర్వహించాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మహిళ టిడిపి రాష్ట్ర కార్యదర్శి శాయన పుష్పవతి, వడ్లమన్నాడు గ్రామ పార్టీ అధ్యక్షులు పెన్నేరు రమేష్‌బాబు,ః జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి, జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, మండల జనసేన నాయకులు తూము వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ కొడాలి రామరాజు, బూత్ ఇన్చార్జులు కొనతం పెద్దిరాజులు, కాగిత రాంబాబు, తోట వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేస్తా: నూతన గౌరవాధ్యక్షులు, మాజీ ఎంపీపీ రొండా పట్టాభిరామిరెడ్డి



వేటపాలెం, నవంబర్ 16, ప్రజాపాలన : రెడ్డి సంక్షేమ సంఘం అభ్యున్నతికి, రెడ్డి సామాజిక వర్గ శ్రేయస్సుకై, అంకితభావంతో కృషి చేస్తా నని, రెడ్డి సంక్షేమ సంఘ నియోజకవర్గ నూతనగౌరవాధ్యక్షులుగా,ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీఎంపీపీ రొండా పట్టాభిరామిరెడ్డి స్పష్టం చేశారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ, రావూరిపేటలో ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి దేవాలయంవద్ద, చీరాల నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘ చీరాల నియోజక వర్గ గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంపీపీ రొండా పట్టాభి రామిరెడ్డిని, ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్సు లను త్వరలోనే ఎన్నుకుంటామని ప్రకటిస్తూ, చీరాల నియోజకవర్గ పరిధిలోని, చీరాల మున్సిపల్, చీరాల, వేటపాలెం మండలాల సంఘం అధ్యక్ష, కార్యదర్సులను, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వేటపాలెం మండలం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్సులుగా అక్కల పోలిరెడ్డి, రొండా వీరారెడ్డి, కోశాధికారిగా కంచిసాంబిరెడ్డి, సభ్యులుగా అక్కలనాగేశ్వరరెడ్డి, పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, రొండా భరత్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. చీరాల మండలం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్సులుగా మారుబోయిన ప్రేమ్ చంద్ రెడ్డి, బక్కా లింగారెడ్డి, రావూరి శ్రీనివాసరెడ్డి లను,చీరాల మునిసిపల్ పరిధిలో, రెడ్డి సంక్షేమ సంఘఅధ్యక్ష, కార్యదర్సులుగా ఆట్ల మాధవరెడ్డి, ఆట్ల ఏడుకొండల రెడ్డి, కోమట్ల శ్రీనివాసరెడ్డి,ఆసాది ప్రసాదరెడ్డిలను ఎన్నుకున్నారు. రెడ్డి సంక్షేమ సంఘసభ్యులు, రెడ్డి సామాజికవర్గ ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగులకు రాజకీయ గౌరవాన్నిచ్చిన జగన్

## చంద్రబాబు,పవన్ లు బీసీల ద్రోహులు
## హామీలతో వంచించిన చంద్రబాబు
## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి
## ఈనెల 22న సామాజిక సాధికార యాత్ర.
## సన్నాహక సమావేశంలో మంత్రి అంబటి
## అన్ని వర్గాలు ఈ ప్రభుత్వానికి అండగా ఉన్నారు.
## పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యతను, రాజ్యాధికార గౌరవం, హుందాతనాన్ని కల్పించిన ఘనత యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం పట్టణంలోని వైయస్సార్ సిపి కార్యాలయంలో జరిగిన లిసామాజిక సాధికార ( బస్సు) యాత్ర సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో ఒక్క ముస్లింకు మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. బాబు , పవన్ లు బీసీ ద్రోహులని దుయ్యబట్టారు. లిఎన్టీఆర్ కన్నా ఆయన అల్లుడు మంచి నటుడని లేని రోగాలను కూడా ఉన్నట్లు నదుస్తున్నాడని ఆరోపించారు. లి మాయమాటలు చెప్పి, అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు..ఇచ్చిన మాటను మంటల్లో కలిపారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, మడమ తిప్పకుండా 97% హామీ లను అమలు చేసిన జగన్మోహన్ రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉన్నారని గుర్తు చేశారు. పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీన తాలూకా సెంటర్లో సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్ర నిర్వహణకై మీ అందరికీ అవగాహన కలిగించేందుకే ఈ సమావేశం నిర్వహించామని వివరించారు. బాధ్యతగా అధిక సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత నాలుగున్నరేళ్లుగా బడుగు, బలహీన , పేద, మైనార్టీ వర్గాలకు ఈ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని , రాజకీయ ప్రాధాన్యతను, పొందుతున్న పాలాలను వివరించేందుకే ఈ యాత్రని వివరించారు. పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబులు మాట్లాడుతూ ఏ గ్రామంలోనూ ప్రజల నుంచి వ్యతిరేకత కనిపించడం లేదని అన్ని వర్గాల నుంచి ఈ ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, సచివాలయ ,సోషల్ మీడియా కన్వీనర్లు.. తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు జగనన్నకు చెబుదాం




నూజివీడు, నవంబర్ 16, ప్రజాపాలన ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యలు జగనన్నకు చెబుదాం అనే నినాదాన్ని నూజివీడు జర్నలిస్టులు తెరమీదకు తెచ్చారు. నూజివీడు పట్టణంలోని అమర్ భవన్ లో గురువారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) సమావేశాన్ని ఫెడరేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ అబ్బాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ కార్యదర్శి నీలా వన వేంకటేశ్వర్లు (వెంకట్) మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ఆర్థిక భరోసా కల్పిస్తూ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం పట్ల వారందరూ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అదే రీతిగా జర్నలిస్టులను కూడా కార్మికులు గా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆర్ ఎన్ ఐ నంబర్ రిజిస్ట్రేషన్ కలిగిన వార్త సంస్థలలో విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులందరికీ షరతులు లేకుండా నివేశన స్థలాలను అందించి ప్రభుత్వమే గృహాలను నిర్మించి ఇవ్వాలన్నారు. నగర ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో నాలుగు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో ఐదు సెంట్లు చొప్పున జర్నలిస్టు సోదరులకు నివేశన స్థలాలను అందించాలన్నారు. జర్నలిస్టు కుటుంబ సభ్యులకు అన్నివేళలా కార్పొరేట్ స్థాయి పూర్తి ఉచిత వైద్యం, జర్నలిస్టు కుటుంబంలోని పిల్లలకు చదివినంత మేరకు అన్ని విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించడం, జర్నలిస్టు కుటుంబాలకు భరోసా కల్పిస్తూ బీమా ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల చల్లపల్లిలో తన పిల్లలకు ఫీజులు కట్టలేక బలవన్మరణానికి గురైన చంద్ర వంటి స్థితి ఏ ఒక్క జర్నలిస్టుకు జరగకూడదన్నారు. మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 25 లక్షల రూపాయలను ప్రభుత్వం ఆర్థిక చేయూతగా అందించాలని కోరారు. మిగిలిన అన్ని సంక్షేమ పథకాలు షరతులు లేకుండా అమలు జరపాలన్నారు. ఈ మేరకు నూజివీడు విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డికి వినతి పత్రం అందించేందుకు జర్నలిస్టులు సమైక్యంగా కదలి రావాలన్నారు. అడగనిదే అమ్మయినా పెట్టే పరిస్థితి ఉండదని, సమస్యలను నేరుగా సీఎంకు చెబితేనే అర్థం అయ్యే స్థితి ఉంటుందన్నారు.

ఏలూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి :

ఏలూరు నగరంలో డిసెంబర్ మూడవ తేదీన ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) మహాసభలు నిర్వహించేందుకు సకలం సన్నద్ధం చేస్తున్నట్లు ఫెడరేషన్ కార్యదర్శి నీలా వన వేంకటేశ్వర్లు (వెంకట్) తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి జర్నలిస్ట్ సైనికునిలా కృషి చేయాలన్నారు. తమ తోటి జర్నలిస్టులను మహాసభలకు తీసుకురావాలని సూచించారు. మహాసభల నిర్వహణలో నిధుల సమీకరణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఫెడరేషన్ పటిష్టతకు, సభ్యత్వాల నమోదుకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై కృషి చేసేందుకు సమైక్యంగా కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీడాప్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా డాక్టర్ శ్యామ్ ప్రసాద్




అమరావతి (ప్రజా పాలన): సీడాప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (వీఏఎస్) డాక్టర్ శ్యామ్ ప్రసాద్ నియమితులయ్యారు. గత 15 నెలల కాలంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేషీలో అడిషనల్ ప్రైవేట్ సెక్రటరీగా సేవలందించారు. అంతకుముందు ఉమ్మడి కర్నూలు జిల్లాలో తొమ్మిదేళ్లపాటు కర్నూలు జిల్లా కలెక్టరేట్ లో ఉన్న పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో టెక్నికల్ వీఏఎస్ గా క్రియాశీలకంగా విధులు నిర్వర్తించారు. పశుసంవర్ధక శాఖ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా మంత్రాలయంలో బాధ్యతలు నిర్వర్తించి తనదైన ముద్ర వేశారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లోని సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ సంస్థ (ఎస్ఈఈడీ ఏపీ-సీడాప్) కార్యాలయంలోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా కీలక పోస్టులో కొత్త బాధ్యతలు స్వీకరించారు. ఎక్కడ పని చేసినా నిశబ్దంగా తన పని చేసుకుని పోయే స్వభావం ఉన్న శ్యామ్ ప్రసాద్ ఇటీవల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ను కలిసినపుడు రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు అందించడం కోసం కష్టపడి పని చేయాలని పేర్కొన్నట్లు డాక్టర్ శ్యామ్ స్పష్టం చేశారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ కు సీడాప్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిని పరిచయం చేసి ఎండీ, సీఈవో శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ను ఈడీ శ్యామ్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## అయ్యప్పల దీక్షలో పాల్గొన్న టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము



గుడివాడ : గుడ్లవల్లేరు మండలం కవుతవరం గ్రామంలోని శ్రీ గౌతమేశ్వరస్వామి వారి దేవస్థానంలో గురువారం జరుగుతున్న సామూహిక అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము పాల్గొన్ని ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందచేశారు. అనతరం పార్టీ నాయకులు కొల్లి అంజి, చాపరాల రాజాలను మర్యాదపూర్వంకంగా కలసారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మలిపెద్ది సుబ్రహ్మణ్యంచౌదరి, కంచర్ల ప్రకాష్, వీరంకి బుజ్జి, చిట్టిబొమ్మ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికై శక్తి వంచన లేకుండా కృషి చేస్తా



చీరాల, నవంబర్ 16, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి, ఆర్యవైశ్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ వైభవాన్ని పెంపొందించేందుకు, ఆర్యవైశ్యుల అభ్యున్నతి కై, శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఆర్యవైశ్య మహాసభ వాణిజ్య విభాగ నూతన చైర్మన్ గా నియమితులైన మువ్వల శ్రీరామచంద్రరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహా సభ వాణిజ్య విభాగం చైర్మన్ గా, 2023- 2025 సంవత్సరాలకు గాను, చీరాలకు చెందిన బిజెపి సీనియర్ నేత మువ్వల శ్రీరామచంద్రరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీ రామచంద్రరావు మాట్లాడుతూ, తనను చైర్మన్ గా నియమించేందుకు సహకరించిన, సంస్థ గౌరవ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ కి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తిరువీధుల ప్రకాష్‌రావు, కోశాధికారి శ్రీనివాసరావు లకు కృతజ్ఞ తలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన పదవికి, మరింత గౌరవం పెరిగేలా, అంకితభావంతో కృషి చేస్తానని స్పష్టం చేశారు.
- విగ్రహ కమిటీ చైర్మన్ గా తాటికొండ సీతారామ బ్రహ్మం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ 2023-2025 సంవత్సరాలకు గాను, విగ్రహ కమిటీ చైర్మన్ గా, చీరాలకు చెందిన తాటికొండ సీతారామ బ్రహ్మం నియమితులయ్యారు. తనను చైర్మన్ గా నియమించేందుకు సహకరించిన, సంస్థ గౌరవ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్ కి, ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామసత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి తిరువీధుల ప్రకాష్ రావు, కోశాధికారి శ్రీనివాసరా వు లకు సీతారామ బ్రహ్మం కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 17, నవంబరు 2023

# అదే ముఖం..
# అవే ఆయుధాలు.. అవే సమస్యలు..

గత ఇరవై ఏళ్లుగా (పదిహేను నెలలు మినహా) బిజెపి పాలనలో వున్న మధ్యప్రదేశ్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు నిరుద్యోగం, అధిక ధరలు. రాష్ట్ర జనాభాలో మూడింట ఒక వంతు మంది పేదలు. అంతకుముందు మధ్యప్రదేశ్ భారీ పారిశ్రామిక నగరాలకు ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం ఐటీతో సహా కొత్త తరహా పరిశ్రమల విషయంలో మధ్యప్రదేశ్ చాలా వెనుకబడి ఉంది. అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో మధ్యప్రదేశ్ చాలా అధ్వాన స్థితిలో ఉందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు సైతం ధృవీకరిస్తున్నాయి. వ్యవసాయ రంగంలోనూ సంక్షోభం తీవ్రంగా ఉంది. ఈ విషయాన్ని బిజెపి అనుకూల మీడియా కూడా దాచలేకపోతోంది. వీటన్నింటికీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను బాధ్యులను చేసి... ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రంలో ఎన్నికల ప్రచార సారథిగా కొనసాగించేందుకు బిజెపి మొదట ప్రయత్నించింది. ఎన్నికల ప్రకటనకు ముందు నిర్వహించిన ర్యాలీల్లో చౌహాన్ పేరు ప్రస్తావించకుండా బిజెపి తప్పించుకుంది. ముగ్గురు కేంద్ర మంత్రులు, నలుగురు ఎంపీలు అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులుగా నిలిచారు. కానీ ప్రచారం ఊపందుకునే కొద్దీ...రాష్ట్రంలోని బిజెపి నాయకులలో సాపేక్షంగా ఎక్కువ ప్రజాదరణ పొందిన చౌహాన్‌ను పక్కన పెట్టడం వల్ల...తమకు నష్టం కలుగుతుందని బిజెపి గ్రహించింది. అప్పుడు చౌహాన్‌ను కూడా తెరపైకి తేకతప్పలేదు. ఎప్పటిలాగే, ప్రజా సమస్యలపై ఇప్పటికే ఉన్న అసంతృప్తిని అధిగమించడానికి బిజెపి హిందూత్వ ప్రచారంపై ఆధారపడుతున్నది. రామ మందిర నిర్మాణాన్ని, ముస్లిం వ్యతిరేక వైఖరులను విజయాలుగా చూపేందుకు వెనుకాడదు. మధ్యప్రదేశ్‌లో మరోసారి బిజెపి గెలిస్తే అయోధ్య లోని రామమందిరానికి ఉచిత ప్రయాణం కల్పిస్తామని హోంమంత్రి అమిత్ షా ఇటీవల జరిగిన ప్రచార సభలో ప్రకటించారు. ఈ ఏడాది మధ్యప్రదేశ్‌లో మూడు దీపావళి వేడుకలు నిర్వహిస్తామని అమిత్ షా రెండు రోజుల క్రితం చెప్పారు. మొదటిది సంప్రదాయ దీపావళి. రెండోది ఎన్నికల ఫలితాలు వెలువడే డిసెంబర్ 3న, మూడోది జనవరి 22న అయోధ్యలోని రామమందిరంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించినప్పుడని షా చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా రామమందిర నిర్మాణం పేరు చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల ప్రచార బృందంలో బిజెపి జాతీయ నాయకత్వంలోని సాధారణ ఆఫీస్ బేరర్లతోపాటు కేంద్ర మంత్రులను ప్రత్యేకంగా నియమించినట్లు ప్రచారం జరుగుతోంది. కార్మిక శాఖ మంత్రి భూపేంద్ర సింగ్ యాదవ్ మధ్యప్రదేశ్‌లో మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్, ఫగ్గన్ సింగ్ కులస్తే, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ వర్గీయ, లోక్‌సభ సభ్యులు రాకేష్ సింగ్, గణేష్ సింగ్, రితీ పాఠక్, ఉదరు ప్రతాప్ సింగ్ బిజెపి అభ్యర్థులుగా ఉన్నారు. సుదీర్ఘ అనిశ్చితి తర్వాత శివరాజ్ సింగ్ చౌహాన్ తన నియోజకవర్గమైన బుధ్ని నుండి పోటీ చేస్తున్నట్టు వెల్లడైంది. బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజా సెంటిమెంట్ బలంతో 2018 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 2020 మార్చి లోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ముఖ్యమంత్రిగా ఉన్న కమల్‌నాథ్‌పై కాంగ్రెస్ హైకమాండ్ అధిక వాత్సల్యం చూపిస్తోందంటూ జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఆయనతోపాటు ఇరవై మందికి పైగా ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. సింధియాకు ఇప్పుడు కేంద్ర మంత్రి పదవి లభించినప్పటికీ మధ్యప్రదేశ్‌లో చెప్పుకోదగ్గ పాత్ర లేదు. సింధియాతో కలిసి బిజెపిలో చేరిన వారిలో చాలా మంది తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. కమల్‌నాథ్, మరో మాజీ ముఖ్యమంత్రి దిగ్విజరు సింగ్‌ల మధ్య పోరు ప్రస్తుతం కాంగ్రెస్‌ను కలవరపెడుతోంది. వీరిద్దరి మధ్య వైరం ఎంత లోతుగా ఉందో తెలియజేసే వీడియోను బిజెపి వాడుకుంది. బిజెపి ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత కమల్‌నాథ్, దిగ్విజరు సింగ్‌లు ఏక్‌తా సందేశం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి హిందుత్వ ఎజెండాను ఎదుర్కోవడానికి కమలనాథ్ కూడా అదే అస్త్రాన్ని ఉపయోగిస్తున్నారు. రామ విగ్రహారాధన కోసం రాజీవ్ గాంధీ ప్రభుత్వం బాబ్రీ మసీదు గేట్లను తెరిచినందుకు ఓట్లు అడగాలని కమల్‌నాథ్ నిర్ణయించారు. తాను కూడా హనుమంతుడి భక్తుడినేనని ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. భోపాల్‌లోని హుసూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యకర్తలు కమల్‌నాథ్ నివాసం ముందు హనుమాన్ పూజ కూడా చేశారు. మహిళలకు ప్రతి నెలా బ్యాంకు ఖాతాల్లో రూ.1500 వేస్తామని, రైతు రుణమాఫీ చేస్తామని, 100 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని...కాంగ్రెస్ పలు వాగ్దానాలు చేస్తున్నది. జాతీయ స్థాయిలో కుల గణనను డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ మధ్యప్రదేశ్ విషయంలో మాత్రం మౌనంగా ఉంది. రాష్ట్రంలో ఓబీసీ సమస్యను చేపట్టడం వల్ల కాంగ్రెస్‌కు రాజకీయ లబ్ధి చేకూరదని నేతలు భావిస్తున్నారు. 'ఇండియా' వేదిక లోని ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవడానికి కాంగ్రెస్ సిద్ధంగా లేదు. 2018లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకున్నప్పటికీ 40.89 శాతం ఓట్లు మాత్రమే పొందింది. బిజెపి 109 స్థానాల్లో గెలిచి 41.02 శాతం ఓట్లు సాధించింది. అప్పట్లో ఎస్‌పి, బిఎస్‌పి ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. కమల్‌నాథ్ 'చింద్వారా' సిట్టింగ్ స్థానానికి తిరిగి ఎన్నిక కావాలని కోరుకుంటున్నారు. దిగ్విజరు సింగ్ కుమారుడు జైవర్ధన్ సింగ్ 'రఘోగఢ్'లో అభ్యర్థిగా వున్నారు. ఆయన సోదరుడు లక్ష్మణ్ సింగ్ 'చచౌరా' స్థానంలో పోటీకి నిలిచారు. ఇండోర్–వన్ నియోజకవర్గంలో కైలాష్ విజయ వర్గియాపై కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే సంజరు శుక్లా బరిలోకి దిగారు. సిపిఎం నాలుగు స్థానాల్లో పోటీ చేస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 230 నియోజకవర్గాల్లోను ఈ నెల 17వ తేదీన ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. బిజెపి కి కాస్త ఎదురుదెబ్బ తగులుతుందని ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.

# ఆర్థిక నేరగాళ్ల పై ప్రభుత్వ ఉదాసీనత పనికిరాదు

## సత్వర చెల్లింపులు చేపట్టి మదుపరులను ఆదుకోవాలి


దేశంలో సెబీ, ఆర్‌బీఐ నిబంధనలను పాటించని వివిధ సంస్థల అనుమతులను సమయానుసారంగా రద్దు చేస్తుంటారు. ఆర్థిక సంస్థలను పటిష్టపరిచేందుకు నిబంధనలను అమలుచేయని వాటికి మొదట నోటీసులు జారీ చేసి తర్వాత వివరణ తీసుకుని సంతృప్తి చెందని సందర్భాల్లో మాత్రమే ఆర్బీఐ తన కింద పనిచేసే సంస్థల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తుంది. గత నాలుగు సంవత్సరాలుగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా పట్టించుకోవడం లేదు. సహారా గ్రూప్‌కు చెందిన నాలుగు సహకార సంఘాల నిజమైన డిపాజిటర్లు న్యాయబద్ధమైన క్లెయిమ్‌ల సమర్పణ కోసం 'సహారా వాపసు పోర్టల్'ను కేంద్ర హోం మరియు సహకార మంత్రి అమిత్ షా ప్రారంభించి ఐదు నెలలు కావస్తున్నా ఇంతవరకు డిపాజిటర్లకు ఒక్క రూపాయ రాలేదు. సహారా గ్రూప్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీల డిపాజిటర్లు ు సహారా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, సహారాయన్ యూనివర్సల్ మల్టీపర్పస్ సొసైటీ లిమిటెడ్, హుమారా ఇండియా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మరియు స్టార్స్ మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ద్వారా చట్టబద్ధమైన క్లెయిమ్‌ల సమర్పణ కోసం ఒక పోర్టల్ పెట్టి నాలుగు నెలలు అయింది, పోర్టల్ లో క్లెయిమ్ చేసుకోవడానికి డిపాజిటర్లు అష్టకష్టాలు పడుతున్నారు. బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ నంబర్ మొబైల్ నెంబర్ అన్నీ అనుసంధానం అయి ఉండాలి. డిపాజిట్ రిసిప్ట్స్, డిపాజిట్ అమౌంట్, తేదీ పొందుపరచాలి అందులో ఆధార్ పాన్ కార్డు డిపాజిట్ సర్టిఫికెట్ అప్లోడ్ చేయాలి చివరికి క్లెయిమ్ ఫార్మ్ సంతకం పెట్టి పంపాలి అప్పుడు అక్నాలెడ్జ్మెంట్ రిసిప్ట్ జెనరేట్ అవుతుంది. పది వేల లోపు డిపాజిటర్లకు చెల్లింపు చేస్తామని పోర్టల్ లో ఉంది. అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేసిన వారికి ఎప్పుడు




చెల్లిస్తారు ఎక్కడ పొందుపరచలేదు. చాలా సంవత్సరాలుగా సహారా సహకార సంఘాల్లో డబ్బు చిక్కుకుపోయిన వారు ప్రతి రోజూ నరకం చూస్తున్నారు. ఇప్పుడు సహారా అధినేత సుబ్రతా రాయ్ చనిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడిదారుల డిపాజిట్లను తిరిగి ఇచ్చే తీర్మానాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం వైపు నుంచి చలనం లేదు. సహారా ఇండియా పలు కంపెనీల కింద కోటాను కోట్లు వసూలు చేసి దొంగకు తేలుకుట్టిన చందంగా వ్యవహరిస్తున్నది. 2018 నుండి ఖాతాదారులకు చుక్కలు చూపిస్తున్నారు. సంవత్సరానికి ఒక సారి సుబ్రతో రాయ్ గారు ప్రజలకు పత్రికల ద్వారా సందేశం తప్ప డబ్బు ఎప్పుడు ఇస్తాడో తేల్చడు. ఎంబార్గో ఉంది, సెబీ ఉంది, రిజర్వ్ బ్యాంకు ఉంది అని కథలు చెబుతున్నారు. మీ డబ్బులు ఎక్కడికి పోవు, వారికి ఇంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా వడ్డీ ఇస్తాము అంటున్నారే తప్ప ఎప్పుడు ఇస్తారు అని సమాధానం లేదు. సామాన్య ప్రజలు ఒకటి లేదా రెండు శాతం అధిక వడ్డీకి ఆశపడి సహారా లో పెట్టి నిరీక్షిస్తున్నారు. ఇప్పుడు భూమి మీద నూకలు చెల్లక ముందే తమ డబ్బు తమకు వస్తే చాలని అనుకుంటున్నారు. వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమిస్తే సహకార రంగం, ఆర్థిక రంగం పుంజుకునే అవకాశం ఉంది లేకపోతే ఆర్థిక రంగం కూలిపోయే ప్రమాదం దగ్గరలోనే ఉన్నది. దేశంలో సుమారు మూడు కోట్ల మంది పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బులు ఐచ్ఛికంగా పూర్తిగా కన్వర్టిబుల్ బాండ్ల ద్వారా తిరిగి చెల్లించాలని 2011 లో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ను సెబీ ఆదేశించింది. సుదీర్ఘ అప్పీళ్లు మరియు క్రాస్ అప్పీళ్ల ప్రక్రియ తరువాత, ఆగస్టు 31, 2012 న సుప్రీంకోర్టు సెబీ ఆదేశాలను సమర్థించింది, పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బులు 15 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని రెండు సంస్థలను కోరింది. పెట్టుబడిదారులకు మరింత వాపసు ఇవ్వడానికి సహారా చివరికి, 24,000 కోట్లను సెబీకి జమ చేయమని కోరింది , సహారా పెట్టుబడిదారుల అందరికీ తమ పెట్టుబడి మొత్తాన్ని పూర్తి వడ్డీతో పొందుతామని, ఒక రోజు ఆలస్యం అయినప్పటికీ అదనపు వడ్డీ చెల్లించబడుతుందని సుబ్రతో రాయ్ హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు చలనం లేదు. సహారా మదుపుదారులు చాలా మంది డెబ్భై సంవత్సరాలు పై బడిన వారు ఎక్కువగా ఉన్నారు. రిటైర్ అయిన తరువాత వచ్చిన సొమ్మును బ్యాంకు లో, పోస్టల్ లో తక్కువ వడ్డీ ఉండడంతో సహారా లో ఇన్వెస్ట్ చేశారు. చాలా చోట్ల సహారా ఆఫీసులు తెరుచుకోవడం లేదు. కొంత మంది ఖాతాదారులు మృత్యువాత పడిన ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నది. మెచ్యూరిటీ అయ్యి ఏండ్లు గడుస్తున్నా సరైన సమాధానం లేక మదుపరులు భయాందోళనకు గురవుతున్నారు. కావున సత్వరమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఖాతాదారులను ఇబ్బంది పాలు చేసిన సహారా యజమాన్యం పై మరియు స్థానిక కార్యాలయ సిబ్బందిని క్రిమినల్ కేసులు బనాయించి చర్యలకు ఉపక్రమించామని సహారా బాధితులు కోరుతున్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజల సొమ్మును అప్పనంగా కాజేసిన మ్యూచువల్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, చిట్ ఫండ్ కంపెనీలు, ప్రైవేటు బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థల పై ప్రభుత్వాలు ఉదాసీనత ప్రకటిస్తే రాబోయే రోజులల్లో ఆర్థిక సంక్షోభం తప్పదు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టకపోతే ప్రజలు తిరగబడతారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారి ఆస్తులను అటాచ్ చేసి డిపాజిటర్లకు ఉపశమనం కలిగించి యావజ్జీవ కారాగార శిక్ష వేస్తే భవిషత్తులో ఎవరూ ఇలాంటి నేరాలకు సాహసించరు. ప్రజలు అధిక వడ్డీకి ఆశపడి తమ అవసరాలు తీరక ఆరోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. మరికొందరు ఎంత రాసి పెట్టి ఉంటే అంత అవుతుంది అనే వేదాంత ధోరణిలో ఉన్నారు.

**డా. యం.సురేష్ బాబు**

# ఏం చేశారని ఈ 'ఎస్సీ ఎస్టీ' జపం!




వైసీపీ పరిపాలన మరో ఐదు నెలల్లో ముగిసిపోతున్న తరుణంలో ఆ పార్టీకి కర్త కర్మ క్రియ అయిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నోట పదే పదే వినిపించే మాటలు: 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ'. దీని అర్థం రాబోయే ఎన్నికల క్షేత్రంలో మరోమారు అధికారం లోకి రావటానికి ఆయన నమ్మకం పెట్టుకున్నది కింది కులాల ఓట్లపైనే. ఈ లక్ష్యసాధన కోసమే నవరత్నాల ద్వారా రూ.2 లక్షల 35 వేల కోట్లు బటన్ నొక్కి నేరుగా బడుగులకు అందేలా చేశానని, కింది కులాల వారికి సామాజిక న్యాయం అందజేశానని, అధికారంలో వాటా ఇచ్చానని చెబుతూ ఉంటారు. నిజానికి ముఖ్యమంత్రి వల్లె వేస్తున్నట్టుగా ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు మేలు చేశారా? ఏం చేశారు? ఎలా చేశారు? తరచి చూస్తే ఈ ప్రశ్నలకు జవాబులు దొరకవు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి దాదాపు ఆరు దశాబ్దాల కాల గమనంలో ఆయా ప్రభుత్వాలు దళిత, గిరిజనుల కోసం తీసుకువచ్చిన 27 రకాల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిపివేశారు. బ్యాంకు లింకేజీ రుణాలు, భూమి కొనుగోలు పథకం, అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఉచిత విద్య, విదేశీ విద్య, కార్పొరేషన్?లకు నిధులు వంటి వాటిని కానరాకుండా చేశారు. దళిత గిరిజనుల వాడల్లో తండాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసంబీ రహదారులు, మంచి నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం వంటి పనుల కోసం కేటాయించాల్సిన సబ్ ప్లాన్ నిధులను కేటాయించలేదు. నాలుగేళ్లలో దాదాపు రూ.33 వేల కోట్లు దారి మళ్లించారని అంచనా. అన్ని కులాల వారికీ ఇచ్చే ఫించన్?లు, రైతు భరోసా, వైఎస్ ఆసరా, అమ్మ ఒడి వంటి పథకాలను మాత్రమే ఇస్తూ, ఇవే పథకాలను దళితులకు, గిరిజనులకు వర్తింపచేశారు. రాజ్యాంగపరమైన ప్రత్యేక పథకాలు అంటూ ఏమీ లేవని చెప్పకనే చెప్పారు. అమరావతిలో పనిచేస్తున్న 40వేల మంది పనివారలను వెళ్ళగొడితే నష్టపోయింది అత్యధికులు దళితులే. విశాఖ ఉక్కును అమ్మకం పెడితే అందులో రోడ్డున పడ్డదీ వారే. ప్రత్యేక హోదా తేలేకపోతే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయిందీ వారే. 'అమరాజా'ని వెళ్ళగొట్టినా, 'లులు'ను తరిమికొట్టినా, రాజధాని నిర్మాణం కుదేలు చేసినా నష్టపోయింది దళితులే. ఇన్ని చేసి కూడా ఆయన నా ఎస్సీ, నా ఎస్టీ అని జపం చేస్తుంటారు. వీటన్నిటితో పాటు తెలుగు నేల ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, శిరోముండనాలు, మూత్ర విసర్జనల సంఘటనలు వైసీపీ పాలనలోనే జరిగాయి. మాస్క్ అడిగినందుకు నర్సీపట్నంలో డాక్టర్ సుధాకర్‌ను పెడ రెక్కలు విరిచి అరెస్టు చేశారు, పిచ్చోడు అన్న ముద్ర వేసి, మరణానికి కారణమయ్యారు. మాస్క్ పెట్టుకోలేదన్న కోపంతో చీరాలలో కిరణ్ బాబు అనే యువకుడిని పోలీసులు కొట్టి చంపారు. కడప పశుసంవర్ధక శాఖ అధికారిగా పని చేసిన డాక్టర్ అచ్చెన్నను హత్య చేశారు. కాకినాడలో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి కారులోనే డోర్ డెలివరీ చేశారు. సీతారాంపురంలో ఇసుక ట్రాక్టర్లు అడ్డుకున్న నేరానికి వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లోనే శిరోముండనం చేశారు. పుంగనూరులో దళిత నాయకుడు వెంకటరమణ కాళ్ళూ చేతులూ కట్టి, నోట్లో గుడ్డలు కుక్కి, కొట్టి పోలీసులే వీడియో తీసి వైసీపీ నాయకులకు పంపారు. కృష్ణాయపాలెంలో ఎస్సీలపై ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టి, దళితులకు బేడీలు వేసి బస్సుల్లో తిప్పారు, జైలుకు పంపారు. ఒంగోలులో నూకానమ్మ అనే అంగన్‌వాడీ కార్యకర్తను ట్రాక్టర్‌తో గుద్దించి చంపారు. గుంటూరులో రమాకాంత్ భూక్యా అనే గిరిజన మహిళను వడ్డీ డబ్బులు కట్టలేదని ట్రాక్టర్‌తోనే తొక్కించి హత్య చేశారు. 'జై జగన్' అని అననందుకు జమలయ్య అనే బీసీ నాయకుడు పీక కోశారు. కంచికచర్లలో శ్యాం కుమార్ అనే దళితుడ్ని కిడ్నాప్ చేసి, కొట్టి, దాహం అని అడిగితే, మూత్ర విసర్జన చేశారు. నంద్యాల నాగమ్మ, పులివెందుల మహాలక్ష్మి, కర్నూల్ హాజీరా వంటి అభాగ్య మహిళలపై అత్యాచారాలు జరిగాయి. ఇళ్ళ స్థలాల పేరిట ఎసైన్డ్ భూములు కబ్జా చేశారు. అమరావతిలో కౌలు ఎగ్గొట్టారు. ఇన్ని ఘోరాలు, నేరాలు జరిగినా, అధికార హోదాలో మంత్రులు కానీ, ముఖ్యమంత్రి కానీ పరామర్శించిన దాఖలాలు లేవు. వారికి భరోసా ఇచ్చిన సందర్భం లేదు. అయినా వైసీపీ ప్రభుత్వం దళిత స్లోగన్ వీడ లేదు. దీని అర్థం, పరమార్థం ఏమిటంటే, భూమి సూర్యుని చుట్టూ తిరిగినట్లు, రేపటి ఏపీ ఎన్నికల ముఖచిత్రం దళితుల చుట్టూనే తిరుగుతోంది. మహాభారతంలో కుంతీదేవి ఐదుగురు పాండవులకు అన్నం పెడుతూ సగ భాగం భీమసేనుడికి, మరో సగభాగం మిగిలిన నలుగురు పాండవులకు పెడుతుంది అంటారు. కురుక్షేత్ర యుద్ధంలోనూ భీమసేనుడి పాలు సగ భాగం. మిగిలిన పాండవులది సగ భాగం. ప్రతిపక్ష పార్టీ కూడా భీమసేనుల వంటి దళిత సమూహాన్ని చేరదీసి బాధ్యతలు అప్పగించాలి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, మహాభారత యుద్ధంలో దుర్యోధనుడు గద పడితే భీముడు కూడా గదే పట్టాడు. బాణం పట్టలేదు. కర్ణుడు బాణం పడితే, అర్జునుడు కూడా బాణమే పట్టాడు. గద పట్ట లేదు. రేపటి 2024 ఏపీ ఎన్నికల యుద్ధంలో ప్రతిపక్ష పార్టీలు కూడా అధికార పార్టీ చేపట్టిన 'నా ఎస్సీ, నా ఎస్టీ' ఆయుధాన్ని పట్టాలి. అప్పుడే 'ధర్మ యుద్ధం' గెలిచేది!

# పేదల జీవితాల్లో చిరుదివ్వలు వెలిగించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుంది



ప్రజాపాలన ప్రతినిధి అట్లూరు :పేదల జీవితాల్లో చిరు దివ్వాలు వెలిగించి, వారు ముఖాల్లో చిరునవ్వులు తెప్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు... గురువారం బద్వేల్ డివిజన్ పరిధిలోని అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీలో వారు స్థానిక నేతలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు ప్రతి గడపకు వెళ్లి అక్కడ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ఆ సమస్యలన్నిటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు... అనంతరం వారు ప్రతి గడపకు ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆయా కుటుంబాలకు ఎంత మేర లబ్ధి చేకూరింది, ఎన్ని సంక్షేమ పథకాలు వర్తించాయి అన్న అంశాలను ప్రజలకు వివరించారు... ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు ప్రజలకు పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నేతలు, సజ్జాల అధికారులు వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు..

## భాకరాపేట చెరువు ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి




ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్: బద్వేలు ప్రజాసంఘాల ఐక్యవేదిక బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐలమ్మ కాలనీ వద్ద ఆక్రమణకు గురవుతున్న భాకరాపేట చెరువు ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ కన్వీనర్ కె.శ్రీను మాట్లాడుతూ.... బద్వేలు మున్సిపాలిటీ రోజురోజుకీ విస్తరించడం, ఐలమ్మ కాలనీ సమీపాన నూతన రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు కానుండడం, మహమ్మద్ కాలనీ లో స్థలాల వ్యాపారం జోరుగా సాగుతున్నడంతో కబ్జాదారులు ఐలమ్మ కాలనీ సమీపానగల భాకరాపేట చెరువును సైతం వదలక కబ్జా చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న కబ్జాదారులపై మొక్కుబడి చర్యలు తప్ప వారిపైన క్రిమినల్ కేసులు,నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని అధికారుల వైఫల్యంతోనే కబ్జా దారులు యదేచ్ఛగా స్థలాన్ని దక్కించుకునే ప్రయత్నాలు అధికార పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చోద్యం చేయక కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని, ఆక్రమిత స్థలంలో గత ప్రభుత్వ హయాములో మున్సిపాలిటీకి కేటాయించిన ఓపెన్ జిమ్ పరికరాలను అమర్చి స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా పట్టణవాసులకు ఉపయోగపడేటట్లు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రానున్న కాలంలో తమ సంఘ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ నాయకులు ఆంజనేయులు, సురేంద్ర, డివైఎఫ్ఐ మహిళా కన్వీనర్ గురుదేవి, ఐద్వా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి రత్తమ్మ నాయకురాలు మస్తాన్ బీ, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు గంప సుబ్బరాయుడు, రజక వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు చెప్పలి సుబ్బరాయుడు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఓబులేసు, పట్టణ నాయకులు బాబయ్య, రాజగోపాల్, మతకల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## దూదేకుల సచివాలయ పరిధిలో 14కోట్లతో ప్రజలకు లబ్ధి..



ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్ :కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ దూదేకుల సచివాలయంలో గురువారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, జేఏసీ కన్వీనర్ యద్ధారెడ్డిలు హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ ప్రజలకు మేలు చేకూర్చే లాగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వైసిపి ప్రభుత్వం పాలనలో లబ్ధి పొందిన వారేనన్నారు... ఆయన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ గడప వద్దకే సంక్షేమ పథకాలను తెచ్చిపెడుతున్నారని, ఈ పథకాలని వాలంటీర్లు వైసీపీ నాయకుల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా వారు బాధ్యత వహిస్తున్నారన్నారు.. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని దూదేకుల వీధి సచివాలయం పరిధిలోని 14కోట్ల నిధులతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారున్నారు.. 12 కోట్ల రూపాయలు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద లబ్ధి పొందితే, 6 కోట్ల రూపాయలు నాన్ డిపీడీ కింద నిధులను ఈ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూరేల జరిగిందన్నారు...కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఆయనపై బురద జల్లాలని చూస్తుందని, ప్రజలు ఇదంతా గమనిస్తున్నారన్నారు... తొలితగా ఆ సచివాలయం పరిధిలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు... ఇప్పటివరకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది అన్న వివరాలన్నీ ఆ జాబితాలో క్షుణ్ణంగా ఉన్నాయి... అనంతరం వైయస్ఆర్ పార్టీ జెండాను స్థానిక నేతలతో కలిసి ఎగురవేశారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, జేఏసీ కన్వీనర్ యద్ధారెడ్డి, వార్డు ఇన్చార్జి రమేష్ బాబు, కౌన్సిలర్ సమత వైసిపి ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు...

## లక్ష్మీ పాలెం సచివాలయ పరిధిలో 27 కోట్లతో ప్రజలకు లబ్ధి..




ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్ :కడప జిల్లా బద్వేల్ మండల పరిధిలోని లక్ష్మి పాలెం సచివాలయంలో గురువారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే ఆయన పరిపాలన దక్షతను చూసి, ఆయన చేస్తున్న అభివృద్ధి పథకాలను చూస్తే... ప్రజలే స్వచ్ఛందంగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తారన్నారు... బద్వేల్ మండల పరిధిలోని లక్ష్మీ పాలెం సచివాలయం పరిధిలోని 27 కోట్ల నిధులతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారున్నారు.. 20 కోట్ల రూపాయలు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద లబ్ధి పొందితే, 7 కోట్ల రూపాయలు నాన్ డిపీడీ కింద నిధులను ఈ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూరేల జరిగిందన్నారు...కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఆయనపై బురద జల్లాలని చూస్తుందని, ప్రజలు ఇదంతా గమనిస్తున్నారన్నారు... తొలితగా ఆ సచివాలయం పరిధిలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు... ఇప్పటివరకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది అన్న వివరాలన్నీ ఆ జాబితాలో క్షుణ్ణంగా ఉన్నాయి... అనంతరం వైయస్ఆర్ పార్టీ జెండాను స్థానిక నేతలతో కలిసి ఎగురవేశారు... ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గృహసారథులు పాల్గొన్నారు...

# క్రిస్టియన్ పాలెం నుండి ఎస్సీ నాయకుల బైక్ ర్యాలీ




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాటి గడ్డ... గోపిరెడ్డి అడ్డా అంటూ నరసరావుపేట పట్టణంలోని ఐదో వార్డు క్రిస్టియన్ పాలెం ఎస్సీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. గురువారం క్రిస్టియన్ పాలెం నుండి అంబేద్కర్ బొమ్మ వారికి వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ఇస్లాంపేట, వినుకొండ రోడ్డు మీదుగా పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. 20వ తారీకు జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రకు మద్దతుగా వేమున్నామంటూ ఎమ్మెల్యే క మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో రెండుసార్లు అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు .మూడోసారి కూడా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హ్యాట్రిక్ కొట్టబోతున్నాడని అన్నారు .ఈ నెల 20వ తారీకున జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రకు మద్దతుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు .ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. రానున్న 20 24 ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ మరోసారి ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు ముఖ్యమంత్రిగా రెండోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, పల్నాడు జిల్లాలో నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుస్తారని అన్నారు .

ఈ కార్యక్రమంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా , యువసేన అధ్యక్షులు పంగులూరి విజయ్ కుమార్ , రెడ్ క్రాస్ డైరెక్టర్ బందారు పున్నయ్య, సికా కోటి కుక్కల పౌలు, శిఖ రుక్మిణి, మల్లవరపు బాబు, ప్రవీణ్ కుమార్ ,ఖాదర్ ,కాల్వ సురేష్ కాల్వ రమేష్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణ ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా



కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: 130 కోట్ల నిధులు ఖర్చు చేయడానికి పేదలు దళితులు అర్హులు కాదా,పట్టణ ప్రజలకు మౌలిక సౌకర్యాలు, స్మశాన వాటికలు కల్పించలేని పాలకవర్గం స్థానిక సమస్యల పరిష్కారానికై సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా...బద్వేల్ పట్టణ ప్రజల సమస్యల పరిష్కరించాలని వివిధ వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను గతం వారం రోజులుగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పరిశీలించి వచ్చిన సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ... అధికార పార్టీ ఎంతో ఆర్భాటంగా 130 కోట్ల నిధులు కేటాయించినట్లు అభివృద్ధి అంతా అద్భుతంగా జరిగేటట్లు ప్రకటనలు గుప్పించారే తప్ప చేసిందేమీ లేదన్నారు బద్వేల్ పట్టణంలో దాదాపు 16 దళిత గిరిజన ప్రాంతాలు ఉన్నప్పటికీ కనీసం నడవడానికి రోడ్డు కూడా లేక అదేవిధంగా మనిషి చనిపోతే కూర్చోవడానికి స్మశానం కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు శీలం వారి పల్లి రూపరాంపేట దళితవాడలో రోడ్డు స్మశాన సమస్య ఉందని భగత్ సింగ్ నగర్ ఏర్పడి పది సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ కనీసం మానవతా దృక్పథంతో కూడా మంచినీళ్లు రోడ్లు కరెంటు ఇవ్వకపోవడం చూస్తుంటే రానున్న ఎన్నికలలో మా కాలనీ ప్రజల ఓట్లు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు రేపు ఏ ముఖం పెట్టుకుని పేదలు దళితుల వద్దకు వచ్చి ఓటు అడుగుతారని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా తక్షణము అక్కడ నూతన బోరు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు సుందరయ్య కాలనీ స్మశాన సమస్య రోడ్డు డ్రైనేజీ అధికంగా ఉందని 130కోట్ల నిధులు దోచుకుని దాచుకోవడానికి ఉపయోగించే తప్ప మరొకటి కాదని ఇప్పటికి సగం నిధులు కూడా ఖర్చు చేయకపోవడంతో పూర్తిస్థాయి రోడ్లు మౌలిక సౌకర్యాలు లేవన్నారు ఎన్నికలు రాబోతున్న తరుణంలో వచ్చిన డబ్బులు ఖర్చు అవుతుందో లేదో తెలియని అయోమయ పరిస్థితిలో ప్రజలు ఉన్నారని ఒకవైపు లక్షల రూపాయలు రాబడుతున్నప్పటికీ కనీసం ఆడుకోవడానికి ఒక చిల్డ్రన్ పార్కు గాని వాకింగ్ ట్రాక్ లేదన్నారు ప్రధానంగా మున్సిపాలిటీ పాలకవర్గం కమిషనర్ దళిత గిరిజన వాడలు తిరగాలని అప్పుడే నిజంగా సమస్యలు అర్థమవుతాయని పది రోజుల కాలంలో ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే మళ్లీ మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించినారని త్వరలో సమస్య పరిష్కారం చేస్తారని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణకార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ కార్యవర్గ సభ్యులు జి ఎల్ నరసింహ పివి రమణ, పెంచలయ్య నాగేష్ పట్టణ నాయకులు మునిరత్నం నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి సుబ్బరాయుడు చిన్నయ్య సలోమి ఓబులమ్మ చిన్నబి తదితరులు పాల్గొన్నారు
















## జగనన్న ప్రగతి పథంపోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్





నందిగామ నవంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధివిజ యవాడలో 18 వ తేదీన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీఐ. టీ విభాగం తలపెట్టిన "జగనన్న ప్రగతి పథం" కార్య క్రమానికి సంబంధించిన పోస్టర్లను శాసనసభ్యులు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారంఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వా న్ని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడం కోసం వై యస్ఆర్ సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో గత పాల నలో జరగని, ప్రస్తుత పాలనలో జరిగిన రాష్ట్ర ప్రగతి వివరించడమే లక్ష్యంగా నవంబర్ 18 వ తారీఖున సాయంత్రం 4 గంటలకు విజయవాడ లో తలపెట్టిన "జగనన్న ప్రగతిపథం" ర్యాలీ విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు

నరసాపురం, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్ కళాశాల యు.జి గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా మూడవరోజు గురువారం గ్రంధాలయాలు వాటి ప్రయోజనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు



నిర్వహించారు. పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 30 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మన బుద్ధిని వికసింప చేస్తాయని విద్యార్థినీ విద్యార్థులు సెల్ ఫోన్లను వాడడం తగ్గించి పుస్తకాలు చదవాలని సూచించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముగింపు ఉత్సవాలలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. గ్రంధాలయ అధికారి జి కోటయ్య సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమములో కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, భూగోళశాస్త్ర విభాగం అధ్యాపకులు బి.యన్.ఎస్.వి. ప్రసాద్, తెలుగు అధ్యాపకులు ఎస్ యాకోబు, గ్రంధాలయ అధికారిణి జి .విజయలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేగంగా

## బండ పరుపు పనులు

**పనులను పర్యవేక్షిస్తున్న సహాయ కమిషనర్ వాణి**




కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రం అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి కృషి వల్ల పాలక మండలి కమిటీ ఛైర్మన్ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉరుకుంద పుణ్యక్షేత్రంలో గ్రానైట్ బండ పరుపు పనులకు రూ.1.28 కోట్లు మంజూరయ్యాయి. ఆ నిధులతో గ్రానైట్ బండ పరుపు పనులు, అండర్ గ్రౌండ్ పైపులైన్ పనులు వేగవంతంగా జరిగేలా సహాయ కమిషనర్ వాణి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే 4 రాజగోపురాలతో పాటు మహా ప్రాకారం ప్రహరీ పనులు పూర్తయ్యాయి. ప్రధాన రాజ గోపురం పనులు పూర్తయితే ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టడానికి పాలకమండలి, దేవాలయ అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రహరీ అంతర్భాగంలో గ్రానైట్ బండ పరుపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పనులను దేవాలయ సహాయ కమిషనర్ వాణి, పర్యవేక్షకులు వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, రామానందం గురువారం పరిశీలించారు.

# ఐదోసారి సీఎం...అవుతారా..?



భోపాల్, నవంబర్ 16, : శివరాజ్‌సింగ్ చౌహాన్.. ఈ పేరు మధ్య ప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం. మూడు దశాబ్దాల రాజకీయ జీవితం.. 13 ఏండ్లకే ఆర్ఎస్ఎస్‌లోకి ఎంట్రీ. అనంతరం ఒకటీ కాదు రెండు కాదు ఏకంగా నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తాజాగా మధ్యప్రదేశ్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలో మరోసారి విజయఢంకా మోగించి.. ఐదోసారి సీఎం పదవిని చేపట్టాలని ఉవ్విళ్లురుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఓ సాధారణ కుటుంబంలో జన్మించిన చౌహాన్.. తిరుగులేని నేతగా ఎదిగారు. నాలుగుసార్లు సీఎం పదవిని చేపట్టడం అంతా అషామాషీ విషయం కాదనే చెప్పాలి. ఇదిలావుంటే.. శివరాజ్‌సింగ్చౌహాన్ సెహూర్ జిల్లాలోని జైట్ గ్రామంలో ప్రేమ్ సింగ్ చౌహాన్, సుందర్ బాయి చౌహాన్ దంపతులకు మార్చి 5, 1959న జన్మించారు. భోపాల్‌లోని మోడల్ హయ్యర్ సీనియర్ సెకండరీ స్కూల్‌లోవిద్యాభ్యాసం చేశారు. అనంతరం ఇదే భోపాల్‌లోని బర్కతుల్లా యూనివర్సిటీ నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని కంప్లీట్ చేశారు. అయితే శివరాజ్ సింగ్ చౌహాన్ తన 13 సంవత్సరాల వయస్సులోనేరాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో చేరారు. దానికి అనుబంధంగా విద్యార్థి విభాగమైన ఏబీవీపీలో పలు హోదాల్లో విద్యార్థి నేతగా సేవలందించారు. అనంతరం 1990లో బుద్ని నియోజకవర్గం నుంచి తొలిసారిగా శివరాజ్ సింగ్ చౌహాన్ అసెంబ్లీకి తొలిసారిగా ఎన్నికలయ్యారు. అదే సంవత్సరం విదిశ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అలా శివరాజ్ సింగ్ బీజేపీలో క్రియాశీలకరాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. అనంతరం 2005లో తొలిసారిగా బీజేపీ తరపున శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అలా వరుసగా మూడుసార్లు సీఎం పీఠాన్నిశివరాజ్ సింగ్ అధిష్టించారు. అయితే 2018 ఎన్నికల్లో తొలిసారిగా మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పూర్తిస్థాయి మెజారిటీని సాధించలేకపోయింది. దీంతో అక్కడ కమలనాథ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అప్పటికే సీఎం కమలనాథ్, ఎంపీ జ్యోతిరాదిత్య సింధియాకు మధ్య తీవ్ర విబేధాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఏడాది తిరగకముందే జ్యోతిరాదిత్య సింధియాబీజేపీలోకి తన అనుచర ఎమ్మెల్యేలను తీసుకుని జంప్ అయ్యారు. దీంతో మరోసారి బీజేపీ నేతృత్వంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ప్రస్తుతంమధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇరు పార్టీలు తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈక్రమంలోనే శివరాజ్ సింగ్ చౌహాన్ ఐదోసారి సీఎం పీఠంపై కన్నేశారు. అందుకోసం అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కేవలం జాతీయ నేతల ఇమేజ్‌పై ఆధారపడకుండా రాష్ట్రంలో సొంత ఇమేజ్‌తో శివరాజ్ సింగ్ మధ్యప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఏదిఏమైనప్పటికీ మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్ చౌహాన్ ఐదోసారి సీఎం పదవిచేపడతారా.? లేదా..? అన్నదాని కోసం వేచిచూడాల్సిందే.

## జనసేన సైనికులు వైసిపి లో చేరిక



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 16:భీమిలి నియోజకవర్గం - 4వ వార్డు (కాపులుప్పాడ) మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు వేముల ఈశ్వర్ రెడ్డి తన అనుచరులు తో వైసిపి పార్టీ లో చేరడం జరిగింది. జనసేన పార్టీ నుంచి 50 మంది సైనికులు కు వైసిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు వైసిపి లో చేరిక పై ఉద్దేశించి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మేము మెగాస్టార్ చిరంజీవి పై అభిమానంతో పిఆర్పి కోసం కష్టపడి పని చేస్తే ఆయన పిఆర్పి నా కాంగ్రెస్ ను కలిపితే ఆయన తమ్ముడైన పవన్ కళ్యాణ్ జనసేన అనే పార్టీ ని స్థాపించి పార్టీ కి ఒక విది విధానాలు లేకుండా ప్రజలకు ఏమి చేస్తామో చెప్పకుండా వైసిపి ని నాయకులు ను తిట్టడమే పని పట్టుకోవడం అంతేకాక మేమంతా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి ని చేయాలని చూస్తే ఆయన మాత్రం ఒంటరి గా పోటీ చేయకుండా పక్క పార్టీ వారి జెండాలు పట్టుకొనే కూలీలు గా మమ్ముళ్ళి చేసారని ఇది నచ్చక వైసిపి పార్టీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం తో పాటు ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్దితి ని మార్చి నూతన సంస్కరణలు తో సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టడం అలాగే మా సొంత అన్నయ్య కు సదరన్ సర్టిఫికెట్ కోసం గత ప్రభుత్వాలు లా కాకుండా వైసిపి ప్రభుత్వం లో గడప దగ్గర కే సత్వరమే పనులు సేవలు అందుతున్నాయని రాష్ట్రంలో జగన్ పాలన భీమిలి లో అవంతి శ్రీనివాసరావు మచ్చుకైనా మచ్చలేని పాలన నచ్చి వైసిపి పార్టీ లోకి చేయడం జరిగింది అని వైసిపి పార్టీ లక్ష్యంతో పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేసి భీమిలి లో అవంతి గెలుపుకు బాధ్యత తో పని చేస్తానని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు 4వ వార్డు వైసిపి పార్టీ శ్రేణులు - మాజీ జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి

## పేదవాడి ఆకలి తీర్చడం ఆనందంగా ఉంది: డాక్టర్ కడియాల



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 16( ప్రజా పాలన ప్రతినిధి.): పేదవాడి ఆకలి తీర్చటంలో ఆనందంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ అన్నారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి వంద రోజులు అయిన సందర్భంగా గురువారం కేక్ కట్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ ఎంతోమంది పేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంది, అటువంటి అన్న క్యాంటీన్లో జగన్ రెడ్డి ప్రభుత్వం మూసివేయటం ఎంతో బాధనిపించిందని అన్నారు. కరోనా తర్వాత ప్రజలలో ఇబ్బందులను చూసి ఏదో ఒక సేవ చేయాలనే ఆలోచనలో పుట్టింది ఈ అన్నా క్యాంటీన్ రోజు 500 మందికి భోజనం ఏర్పాట్లు చేస్తూ నేటికీ 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఈరోజు కేక్ కటింగ్ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం గత 100 రోజులుగా కడియాల వారి అన్న క్యాంటీన్లో సేవ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు సన్మానం చేసిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ లలిత్ కడియాల మరియు కడియాల శివ .ఈరోజు కార్యక్రమానికి నేతృత్వంవహించినటువంటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ . సారథ్యంలో కేక్ కటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అరవింద్ బాబు , జనసేన పార్టీ ఇంచార్జ్ జిలాని , రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు , రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోటి సునీల్ , నరసరావుపేట నగర పార్టీ అధ్యక్షుడు కడియాల రమేష్ , పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత్త కోటిరెడ్డి మరియు నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రచారంలో

## కనిపించని ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు



హైదరాబాద్, నవంబర్ 16, :తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అధికార బీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు వరుసగా ర్యాలీలు, సభలు, రోడ్ షోలతో హోరెత్తిస్తున్నారు. విరామం లేకుండా నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్ కు చేరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 నియోజకవర్గాల్లో సీమంధ్ర ప్రభావం ఉంటుంది. ప్రతి ఎన్నికల్లో సెటిలర్లు ఎవరివైపు మొగ్గు చూపితే, ఆ పార్టీనే అధికారంలోకి వస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఎక్కడ ? అన్న చర్చ మొదలైంది. తెలంగాణలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేయకముందే ఏపీ శాఖకు అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ ను నియమించింది బీఆర్ఎస్. అక్కడి నుంచి బీఆర్ఎస్ లో చేరికలను పెద్ద ఎత్తున ప్రోత్సహించింది. ఏపీలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, విశాఖ స్టీల్ ప్రైవేటుపరం కాకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటుందని ఘనంగా ప్రకటించారు. ఆ తరువాత ఏపీలోని బీఆర్ఎస్ శాఖ అసలు ఉందో లేదో తెలియనంతగా సైలెంట్ అయిపోయింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఎక్కడున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు సీమాంధ్రులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారం చేయాల్సిన తోట చంద్రశేఖర్, ప్రచారాల్లో ఎక్కడా కనిపించడం లేదు. బీజేపీకి ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఇతర జాతీయ నేతలు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులతోనే ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఎన్నికల సమయంలో తెలంగాణలో పార్టీకి అండగా నిలవాల్సిన ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఏమయ్యారు ? ప్రచారంలో ఎందుకు కనిపించడం లేదు ? అసలు ఆయన పార్టీలో ఉన్నారా ? లేదా ? ఉంటే గ్రేటర్ హైదరాబాద్ లో ఎందుకు ప్రచారం చేయలేదన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. తెలంగాణ సెంటిమెంట్ కారణంగానే ఎన్నికల ప్రచారానికి పార్టీ ఆయన్ను ఉపయోగించుకోలేదా ? తోట చంద్రశేఖర్ ను పార్టీని ఎన్నికలకు దూరంగా ఉండాలని చెప్పిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బలమైన సామాజికవర్గానికి చెందిన తోట చంద్రశేఖర్ సేవలు వినియోగించుకుంటే మంచిదన్న అభిప్రాయం కొన్ని వర్గాల్లో ఉంది. భారత్ రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడిగా మాజీ ఐఏఎస్ అధికారి, సీనియర్ నేత తోట చంద్రశేఖర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. మహారాష్ట్ర కేడర్ ఐఏఎస్‌గా 23 ఏళ్లపాటు పనిచేసిన చంద్రశేఖర్ ఆ పదవికి రాజీనామా చేసి 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. అదే ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వైసీపీ అభ్యర్థిగా ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండోసారి పరాజయం పాలయ్యారు. 2019లో జనసేన పార్టీ తరపున గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా విజయం దక్కలేదు. ఏపీలోని బలమైన సామాజికవర్గానికి చెందిన ఆయనను పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షునిగా అధినేత కేసీఆర్ ప్రకటించారు.

## ఎల్ఐసి వారు అందించిన చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 16ప్రజా పాలన ప్రతినిధిగౌ ర వరం గ్రామానికి చెందిన ముల్లగిరి వెంకట్రావమ్మ ఇటీ వల కాలంలో మరణించడంతో వారు గౌరవరం గ్రామ సొసైటీ నందు ఎల్.ఐ.సి జీవిత బీమా పాలసీ కడుతు న్నందున వారికి మంజూరైన లక్ష రూపాయల చెక్కు ను రాష్ట్ర ప్ర భుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను వారి కుటుంబ సభ్యులకు అందజేశారుఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు

## నాయకర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



నరసాపురం, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, రాష్ట్ర తెదేపా- జనసేన సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ జన్మదిన వేడుకలలో భాగంగా గురువారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మేముసైతం జనసేన టీము ఆధ్వర్యంలో పసుపులేటి అభి, వల్లభరెడ్డి రామకోటి, కొండవీటి వెంకట్, విజ్జం పవన్ ల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జక్కం బాబ్జి, వర్ధనపు ప్రసాద్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్ర శేఖర్, బందెల రవీంద్ర, నిప్పులేటి తారకరామారావు, గంటా కృష్ణ, గుబ్బల మార్రాజు, బొమ్మిడి సునీల్, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, బొమ్మిడి కృష్ణవేణి, తోట అరుణ, పిప్పళ్ళ సుప్రజ, కూనపరెడ్డి రామకృష్ణ, లక్కు బాబీ, దాసరి కృష్ణాజి, యడ్లపల్లి మహేష్, గ్రంధి నాని, గన్నాబత్తుల దుర్గాప్రసాద్ పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ మొదలుపెట్టి 500 రోజులు పూర్తి



జగ్గయ్యపేట నవంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి ప ట్టణంలో శ్రీ శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో కొనసాగు తున్న అన్నా క్యాంటీన్ గురువారానికి 500 రోజులు పూర్తి చేసుకున్నది ఈ సందర్భంగా నిర్వాహకులు కే కును కోసి సంబరాలు చేసుకున్నారుగురువారం వ త్సవాయి మండలం, గోపినేనిపాలెం గ్రామ వాస్తవ్య లు రాయుడి రమేష్ గారి పేరున, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చిన్న బా బు, మైనేని రాధాకృష్ణ, కామినేని కిషోర్, అలస కాని నవీన్, గింజుపల్లి వీరబాబు, పొన్నం రామసేషయ్య, బొబ్బిళ్ళపాటి ప్రసాద్ ల ఆధ్వర్యంలో ప్రారంభించా రు.ఈ కార్యక్రమంలో సుంకర వెంకటేశ్వరా చారి,కొ ర్రకూటి రాఘవ, గింజుపల్లి శ్రీనివాసరావు, గురజాల శరత్, గింజుపల్లి సత్యం, సర్వేపల్లి శ్రీనివాస్,సూరా సతీష్,షేక్ నాగుల్ మీరా,షేక్ రహీమ్,కుంభ కోటి,వేట వెంకయ్య,మరియు ఎస్.ఎల్టి.స్టాప్ పాల్గొన్నారు

## "సామాజిక సాధికార బస్సు యాత్ర" ను విజయవంతం చేద్దాం..

**నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 16 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోనే 4వ వార్డ్ అనగా పనసతోటలోని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు గోపిరెడ్డి అభిమానులు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ కోసం కృషి చేయాలని కోరారు అదేవిధంగా లి20వ తారీకున జరగబోయే సామాజిక బస్సు యాత్రని విజయవంతంలి చేయాలని డా.గోపిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రమేష్ , స్వామి మాస్టర్ , కరిముల్లా , షేక్ ఖాదర్ బాషా , షేక్ జానీ భాష , సయ్యద్ ఖాదర్ బాషా , షేక్ మౌలాలి , షేక్ మెహబూబ్ భాష , మైనార్టీ సెల్ సుభాని , మంజూర్ , చాంద్, అజ్మల్, సుభాని, జాకీర్, పీర్ వలి, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యపై సానుకూలంగా స్పందించిన సీఎం జగన్.

**ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యపై సీఎం జగన్ ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి యూనియన్ నాయకులు.**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.): స్టేట్ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యపై ముఖ్యమంత్రి జగన్ ను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్టేట్ యూనియన్ ప్రెసిడెంట్ పి క్రిష్టఫర్, నందిగం సుధీర్ బాబు కలసి వినతి పత్రం మాచర్లలో జరిగిన సమావేశంలో సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్టేట్ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ లబ్ధిదారుల సమస్యపై సీఎం వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ఓనర్ షిప్ గురించి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 20వేల ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ షాపులు ఉన్నాయని వాటి ఓనర్ షిప్ గురించి వినతిపత్రం సమర్పించారని తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ అధ్యక్షులు క్రిష్ట ఫర్ , నందిగం సుధీర్ బాబు మాట్లాడుతూ ఎస్సీ షాపింగ్ గురించి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని కోరగా వారు మా మనవి ఆలకించి ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లాడని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించారని త్వరలో ఈ సమస్యపై పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు. ఓనర్ షిప్ విషయమై సీఎం జగన్ సానుకూలంగా పని జరిగితే సుమారు 2000 కుటుంబాలు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి స్టేట్ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో ఎస్.వి.వి.ఎస్ (కొత్త వెంకటేశ్వర స్వామి) వారి కళ్యాణ మండపం నందు టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఇరు పార్టీల సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురా మ్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ , రాష్ట్ర అంగన్వాడి సా ధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాం త్ జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బాడీస ము రళీకృష్ణ, జిల్లా సమన్వయకర్త ఈమని కిషోర్ లు పా ల్గొన్నారు.ఈ సందర్భంగా రఘురామ్ తాతయ్య లు మాట్లాడుతూఇరు పార్టీల కార్యక్రమాలను గ్రామస్థా యి నుంచి సమన్వయంతో నిర్వహించాలని కోరారు. నాలుగున్నర ఏళ్ల వైకాపా పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని విమర్శించారు.అధికార పా ర్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరో పించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపినా కేసులు పెట్టి జైల్లకు పంపిస్తున్నారు. తెలుగుదేశం పా ర్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని కోరారు. ఇరు పార్టీల కూట మికి 175 అసెంబ్లీ స్థానాల్లో విజయం ఖాయమన్నా రుఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామ కృష్ణ మరియు జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇరు పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తే విజయం తధ్యమన్నారు. ఇరు పార్టీల ప్రధాన నాయ కులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని కో రారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రం బాగుండాలనే ఉద్దేశం తో తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటించారని ఆ విష యాన్ని అందరూ గుర్తుంచుకొని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ జ నసేన పార్టీ సమన్వయ కమిటీసభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు కారంపూడి విద్యార్థులు ఎంపిక



కారంపూడి... నవంబర్16...ప్రజాపాలన... ప్రతినిధి...: ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల అక్టోబర్ లో నరసరావుపేట లోని శంకర భారతిపురంలో సబ్ జూనియర్ ఖోఖో జిల్లా జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా కారంపూడి బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి. ర్యాన్ పాల్, షాన్ వాజ్, అక్షయ్ కుమార్, అర్షిత, అశ్వని లు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. వీరు ఈనెల 26 నుండి 28 వరకు పల్నాడు జిల్లా నరసరావుపేట లో జరిగే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉ పాధ్యాయులు శ్రీనివాసరావు, స్వర్ణ రాజులు తెలియజేశారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయని, ఉ పాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## పాత్రికేయుల సంక్షేమానికి కృషి: తెదేపా నేత కొవ్వలి



నరసాపురం, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) : పాత్రికేయులు సమాజానికి అందిస్తున్న సేవలు విలువైనవని వారి సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని నరసాపురం నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన నాయుడు అన్నారు. గురువారం జాతీయ పత్రికా దినోత్సవాన్ని పునస్కరించుకొని ఆయన పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలను నిరంతరం పత్రికల ద్వారా సమాజం దృష్టికి తీసుకువెళ్లి తద్వారా ప్రభుత్వం, ప్రతిపక్షాలు స్పందించేందుకు పాత్రికేయులు చేస్తున్న కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీ గతంలో పాత్రికేయుల సంక్షేమం కోసం పాటుపడిందని భవిష్యత్తులో వారి సమస్యల పరిష్కారానికి తాము, తమ పార్టీ చిత్తశు ద్ధితో పనిచేస్తామని రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము ఆధ్వర్యంలో "నేడే జాబ్ మేళా "

పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 16 (ప్రజా పాలన ప్రతినిధి. )తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్17శు క్రవారం,నవంబరు18 శనివారం ఉదయం 8 గం నుండి సాయంత్రం 6గం వరకు నరసారావుపేటలోని పల్నాడు రోడ్డులో గల ఎస్ఎస్ఎన్ కాలేజి ఆవరణలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగకల్పన నిమిత్తం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాము. పాత్రికేయ మిత్రులందరూ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా కోరుచున్నాము.

## మండల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి: ఎమ్మె ల్యే మొండితోక జగన్ మోహన్ ఎమ్మెల్సీ అరుణ్



చందర్లపాడు నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధిమం డల పరిషత్ అధ్యక్షుడు ఎన్నికల కార్యక్రమంలో స్థాని క ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ లు హాజరైనారు ఇచ్చిన మాట ప్రకా రంచందర్లపాడు ఎంపీపీగా మొదటి సారి తుర్లపాడు గ్రామ ఎంపీటీసీ వేల్పుల ఏసమ్మకి ఎంపీపీగా 2 సం "రాలు, అనంతరం కొత్తపాలెం ఎంపీటీసీ గూడేటి నాగ మల్లేశ్వరిని ఎంపీపీగా అవకాశం కల్పించారుఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరానున్న ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మండలంలో భారీ మెజా రిటీ వచ్చే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చే యాలని పిలుపునిచ్చారువైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వం లో ఉన్నత అవకాశాలు కల్పిస్తూ మహిళలకు పెద్దపీ ట వేస్తూ.. మహిళా పక్షపాతిగా నిలిచారన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూజగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో కుల , మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ మంచి చేశాం.. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిం చాం.మన హయాంలో జరిగిన సంక్షేమాన్ని, మంచిని ప్రజలకు వివరించాలన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# 20న జరిగే బస్సు యాత్ర ఏర్పాట్లు పరిశీలన



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.): ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 3:00 గంటలకు లిఎస్ ఆర్ కే టి కాలనీ నుంచి పల్నాడు బస్టాండ్ లోని వేదిక వరకు పాదయాత్రగాలి సాగుతుందని నరసరావుపేట నియోజకవర్గంలో జరుగుతుందని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సామాజిక సాధికార బస్సు యాత్ర నేపథ్యంలో నరసరావుపేటలో ముఖ్య నాయకులతో కలిసి నరసరావుపేట శాసన సభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. సామాజిక సాధికార యాత్ర లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మంత్రులు, ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఎంపీ విజయసాయిరెడ్డి తో కలిసి ముఖ్య నాయకులందరూ ఈ యాత్ర లో పాల్గొంటారని తెలిపారు..ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటలకు ఎస్ ఆర్ కే టి కాలనీ నుంచి పాదయాత్రగా పల్నాడు బస్టాండ్ లోనే వేదిక వరకు సామాజిక సాధికార యాత్ర సాగుతుందన్నారు అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని పిలుపుని చ్చారు. పల్నాడు బస్టాండ్ లోనే ఏర్పాట్ల పై పార్టీ ముఖ్య నాయకు లతో కలిసి జనసమీకరణ, బహిరంగ సభ ఏర్పాట్లు వంటి అంశాల మరియు ఎస్ఎస్ఎన్ కళాశాలలో భోజనాల ఏర్పాట్లు పరిశీలించారు. సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని డా.గోపిరెడ్డి గారు సూచించారు..ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట డా.గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి మరియు వై ఎన్ ఆర్ కాంగ్రెన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. టూ వీలర్ పార్కింగ్:- మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ లో. కార్ పార్కింగ్:-ఎస్.ఎస్.ఎన్ కాలేజ్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో.. స్త్రీలు / పురుషులకు విందు:- బిఎస్.ఎస్.ఎన్ కాలేజ్ మెయిన్ గ్రౌండ్ లో జరుగును.



# మంగళవారం" మేకింగ్ వీడియో రిలీజ్!




టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వం లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ మంగళవారం. నవంబర్ 17, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కాబోతున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి మంచి రెస్పాన్స్ రావడం మాత్రమే కాకుండా, మంచి హైప్ కూడా వచ్చింది. పాయల్ రాజ్ పుత్, నందిత శ్వేత, దివ్య పిళ్ళై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్, శ్రావణ్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం కి కాంతారా ఫేమ్ అజనీష్ లోక్ నాథ్ సంగీతాన్ని అందించారు.తాజాగా ఈ చిత్రం కి సంబందించిన మేకింగ్ వీడియోను ను మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. సినిమా కోసం ఎంతగా ఎఫర్ట్స్ పెట్టారు అనేది ఈ వీడియో ను చూస్తే తెలుస్తోంది. ముద్ర మీడియా వర్క్స్ మరియు ఏ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ లపై స్వాతి రెడ్డి, సురేష్ వర్మ లు నిర్మించిన ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

# సప్త సాగరాలు మలి భాగం ఏం చేస్తుందో..?

హేమంత్ ఎం రావు డైరెక్ట్ చేసిన సప్త సాగరాలు దాటి సినిమా సైడ్ , సైడ్ అంటూ రెండు భాగాలుగా రిలీజ్ చేస్తున్నారు. కన్నడ ప్రేక్షకుల తర్వాత తెలుగు ప్రేక్షకులు తన ప్రతిభ గుర్తించడంతో రక్షిత్ శెట్టి నటిస్తున్న సినిమాలు తెలుగులో కూడా రిలీజ్ అవుతున్నాయి. రక్షిత్ శెట్టి అంటే కేవలం రష్మికని ఎంగేజ్మెంట్ చేసుకున్న వ్యక్తిగానే తెలుగు వాళ్లకు పరిచయం. కానీ అతను చేస్తున్న సినిమాలను చూశాక ఆ ఒపీనియన్ మారింది. రీసెంట్ గా సప్త సాగరాలు దాటి మొదటి బాగం తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రక్షిత్ శెట్టి కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా తెలుగు నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. హేమంత్ ఎం రావు డైరెక్ట్ చేసిన సప్త సాగరాలు దాటి సినిమా సైడ్ సైడ్ అంటూ రెండు భాగాలుగా రిలీజ్ చేస్తున్నారు. సైడ్ ఆల్రెడీ సెప్టెంబర్ 1న రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు సైడ్ ఈ నెల 17న రిలీజ్ చేస్తున్నారు. కన్నడతో



పాటుగా తెలుగు వెర్షన్ కూడా ఒకేసారి అందుబాటులోకి వస్తుంది. సైడ సినిమాను హడావిడిగా తెలుగులో రిలీజ్ చేశారు. కానీ సైడ్ ముందే అనుకుని మంచి ప్రమోషన్స్ చేస్తూ వదులుతున్నారు. సప్త సాగరాలు దాటి సైడ్ థియేటర్ లో మిస్సైన వారు ఓటీటీ లో చూస్తున్నారు. సినిమా ఒక మంచి ప్రేమ కావ్యం గా తెరకెక్కించాడు దర్శకుడు హేమంత్ ఎం రావు. సైడ్ తెలుగులో అంత గొప్ప రెస్పాన్స్ తెచ్చుకోకపోయినా సైడ్ కచ్చితంగా ఆడియన్స్ ని అలరిస్తుందని నమ్ముతున్నారు. అందుకే సైడ్ కోసం భారీ ప్రమోషన్స్ చేస్తున్నారు. సప్త సాగరాలు దాటి సైడ్ లో కేవలం లవ్ స్టోరీని చూపించిన దర్శకుడు సైడ్ లో రివెంజ్ స్టోరీని కూడా చూపించబోతున్నాడని తెలుస్తుంది. సైడ్ లో రుక్మిని వసంత్ హీరోయిన్ గా నటించగా సైడ్ లో చైత్ర హీరోయిన్ గా నటిస్తుంది. కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా సప్త సాగరాలు దాటి సైడ్ కొంతమందికి నచ్చింది.అయితే సైడ్ , సైడ్ లా కాకుండా ఎక్కువమంది ప్రేక్షకులను అలరిస్తుందా లేదా అన్నది చూడాలి. ఈ సినిమాను తెలుగులో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రిలీజ్ చేస్తున్నారు. నవంబర్ 17న అజయ్ భూపతి మంగళవారం, విక్రాంత్ స్పార్క్ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఆ సినిమాల మధ్య రక్షిత్ సప్త సాగరాలు దాటి మలి భాగం నెగ్గుకు రాగలదా అన్నది చూడాలి.

# ఎన్టీఆర్ సినిమా.. 150 రోజుల వర్క్.. ఇది లెక్క..!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ సినిమా తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమాకు డేట్స్ అడ్జెస్ట్ చేస్తారని తెలుస్తుంది. ఆ సినిమా తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమాకు డేట్స్ అడ్జెస్ట్ చేస్తారని తెలుస్తుంది. వార్ 2 కోసం జనవరి 2024 నుంచి రెండు నెలలు.. ప్రశాంత్ నీల్ సినిమా కోసం మార్చి నుంచి డేట్స్ ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. సలార్ 1 రిలీజ్ తర్వాత ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ సినిమా కోసం వర్క్ చేయాల్సి ఉంది. సలార్ 1 రిలీజైన నెక్స్ట్ డే నుంచి ఎన్టీఆర్ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొదలు పెడతారని తెలుస్తుంది. సాధారణంగా నీల్ ఏదైనా సినిమాకు స్క్రిప్ట్ రెడీ చేయాలంటే 5 నెలలు టైం తీసుకుంటారట. 150 రోజుల్లో తను అనుకున్న కథను స్క్రీన్ ప్లేతో సహా సిద్ధం చేసి రెడీ చేస్తారట. సలార్ 1 పూర్తి కాగానే ఎన్టీఆర్ సినిమా కోసం ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో మార్చి నుంచి సెట్స్ మీదకు వెళ్లబోతున్న ఈ సినిమా కోసం డిసెంబర్ నుంచి స్క్రిప్ట్ రాసే ఆలోచనలో ఉన్నారట. ఆల్రెడీ కె.జి.ఎఫ్ 1, 2 తో తన టాలెంట్ చూపించిన ప్రశాంత్ నీల్ సలార్ 1 తో కూడా సత్తా చాటితే ఎన్టీఆర్ సినిమా మీద భారీ హైప్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఆ అంచనాలను అందుకునేలా ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ కోసం అద్భుతమైన కథ రెడీ చేస్తున్నారట. సలార్ 1 తోనే సెన్సేషన్ రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్న ప్రశాంత్ నీల్ తారక్ సినిమాతో దాన్ని మించే రికార్డుల మీద కన్నేసినట్టు తెలుస్తుంది. ఎన్టీఆర్ కూడా నీల్ తో సినిమా చేసేందుకు తనని తాను సిద్ధం చేసుకుంటున్నాడు. కె.జి.ఎఫ్ 1 అండ్ 2 లో గోల్డ్ మైన్స్ బ్యాక్ డ్రాప్ సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ సలార్ లో కోల్ మైన్ కాన్సెప్ట్ తో వస్తున్నట్టు తెలుస్తుంది. మరి ఎన్టీఆర్ సినిమా కోసం ప్రశాంత్ నీల్ ఎలాంటి కథ రెడీ చేస్తున్నాడా అని ఫ్యాన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. దేవర సినిమాతో ఎన్టీఆర్ తన దమ్ము చూపించడానికి రెడీ అవుతుండగా నీల్ సినిమాతో నెవర్ బిఫోర్ రికార్డులను సృష్టించాలని ఉత్సాహంగా ఉన్నాడు తారక్. దేవర 2 పార్టులుగా వస్తుండగా వార్ 2 లో కూడా భాగం అవుతున్న ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ సినిమాతో కూడా పెద్ద ప్లానింగ్ తోనే ఉన్నాడని అర్థమవుతుంది.

సో రాబోయే ఈ సినిమాలతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరికీ ఫెస్టివల్ టైం అనే చెప్పొచ్చు.

# పాయల్ రాజ్ పుత్ పై డైరెక్టర్ సీరియస్!




రకంగా వెట మొదలైన విషయం తెలుసుకున్న పాయల్ అజయ్ కి ఫోన్ చేసి ఆఛాన్స్ నాకే ఇవ్వొచ్చు కదా అని అడిగిందిట. నువ్వు వెళ్లోంది తప్పుడు దారిలోనని మందలించాడా? అంటే అవుననే తెలుస్తోంది. ఇంతకీ పాయల్ పై సీరియస్ ఎందుకు అవ్వాల్సి వచ్చింది. అతను ఎవరు? అంటే అసలు వివరాల్లోకి వెళ్లాల్సిందే. పాయల్ రాజ్ పుత్ 'ఆర్ ఎక్స్ 100' చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా ఛాన్స్ ఇచ్చింది అజయ్ భూపతి. ఆయన వల్లే నటి అయింది. ఆ సినిమాకి ఎంతో మంది భామల్ని పరిశీలించి పాయల్ అయితే బాగుటుం దని తుదిగా ఎంపిక చేసారు. ఆ సినిమా సక్సెస్ అవ్వడంతో పాయల్ టాలీవుడ్ లో బిజీ అయింది. ఆ విజయంతో వరుస అవకాశాలు వచ్చాయి. అయితే ఆ ఛాన్సులను విజయాలుగా మలుచుకోవడంలో పాయల్ విఫలమైంది. సరైన కథలు..పాత్రలు ఎంపిక చేసుకోవడంలో తప్పటడుగులు పడ్డాయి. దీంతో అవకాశాలు తగ్గాయి. కొంత గ్యాప్ తర్వాత మళ్లీ పాయల్ తో అజయ్ భూపతి 'మంగళవారం' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమా తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా తొలుత కొత్త నాయికని తీసుకోవాలని చూస్తున్నారుట. ఆ రకంగా వెట మొదలైన విషయం తెలుసుకున్న పాయల్ అజయ్ కి ఫోన్ చేసి ఆఛాన్స్ నాకే ఇవ్వొచ్చు కదా అని అడిగిందిట. దీంతో ఆలోచించుకుని కొన్ని రోజుల తర్వాత అజయ్ 'ఆఫీస్ లో ఆడిషన్స్ జరుగుతున్నాయి. అలా ఆడిషన్ ఇవ్వడం..పాత్రకి సరిపోవడంతో మరో ఆలోచన లేకుండా మంగళవారం కోసం పాయల్ ని ఎంపిక చేసారుట. అలా అజయ్ తనికిచ్చిన సెకెండ్ ఛాన్స్ అని గర్వంగా చెబుతుంది పాయల్. అజయ్ భూపతి కెరీర్ ఆరంభం నుంచి తనకి ఇండస్ట్రీలో సపోర్ట్ గా ఉన్నారుట. సరైన పాత్రలు ఎంపిక చేసుకోవడంలో తప్పులు జరిగినప్పుడు ఫోన్ చేసి మందలించేవారుట. ఎలాంటి పాత్రలు చేయాలి? చేయకూడదు వంటి విలువైన సలహాలు ఆయన నుంచి పొందుతానని పాయల్ తెలిపింది.

# వేర్ ఈజ్ శ్రీ లీల.. మరీ ఇంత అన్యాయమా..?



టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తున్న శ్రీలీల అక్టోబర్ నుంచి జనవరి వరకు నెలకో సినిమా రిలీజ్ పెట్టుకుంది. అమ్మడికి టైం అలా కలిసి వచ్చేస్తుంది అనుకోవచ్చు. దసరాకి భగవంత్ కేసరి అని వచ్చి సూపర్ హిట్ అందుకున్న శ్రీ లీల ఈ మంత్ ఎండ్ అంటే నవంబర్ 24న ఆదికేశవ్ సినిమాతో వస్తుంది. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా శ్రీకాంత్ ఎన్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ సినిమా రిలీజ్ హంగామా మొదలైంది. రీసెంట్ గా ఆదికేశవ్ ఇంటర్వ్యూ కోసం అంతా సెట్ చేయగా శ్రీ లీల మిస్ అయ్యిందని టాక్. ఓ పక్క బిజీ షెడ్యూల్ తో ఉండటం మరోపక్క సినిమా ప్రమోషన్స్ కమిట్ అవ్వడం వీటి మధ్య శ్రీ లీల టైమింగ్స్ సెట్ అవ్వట్లేదని తెలుస్తుంది. అయితే అక్టోబర్ లో రిలీజైన భగవంత్ కేసరి సినిమాకు మాత్రం ఏ చిన్న ఇంటర్వ్యూ మిస్ అవకుండా చేసింది శ్రీ లీల. ఆదికేశవ్ టైం కి వచ్చే సరికి ఆమె ప్రమోషన్స్ లో పాల్గొనలేకపోతుంది. ఆదికేశవ్ ప్రమోషన్స్ చేయాలనే టైం లో మహేష్ గుంటూరు కారం షూటింగ్ కోసం డేట్స్ అడ్జెస్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఆదికేశవ్ టీం కి శ్రీ లీల అన్యాయం చేస్తుందని కొందరు అంటున్నారు. అయితే అది శ్రీ లీల ఇంటెషనల్ గా చేస్తుంది కాదు షెడ్యూల్ టైం అడ్జెస్ట్ చేయలేకనే ఆమె ఆదికేశవ్ ప్రమోషన్స్ లో కనిపించట్లేదని అంటున్నారు. మరి రిలీజ్ టైం దగ్గర పడుతున్న టైం లో శ్రీ లీల ఏదైనా టైం కేటాయిస్తుందేమో చూడాలి. సినిమాలో నటించిన నటీనటులు ఎంతమంది ఉన్నా హీరో హీరోయిన్ ప్రమోట్ చేస్తేనే అది ఆడియన్స్ కి రీచ్ అవుతుంది. ప్రస్తుతం సూపర్ ఫాం లో ఉన్న హీరోయిన్ శ్రీ లీల ప్రమోషన్స్ చేస్తే యూత్ ఆడియన్స్ లో మంచి బజ్ ఏర్పడే ఛాన్స్ ఉంటుంది.

# రాజశేఖర్ విలన్ ఆశలు..



ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ అనంతరం మెల్లగా ఫామ్ కోల్పోయాడు. ఇప్పుడు ఆడియెన్స్ టేస్ట్ కు తగ్గట్టుగా సరైన కథలను సెలెక్ట్ చేసుకోలేక పోతున్నారు. సొంత బ్యానర్ లో కూడా సినిమాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు కానీ ఏది పెద్దగా వర్కౌట్ కావడం లేదు. ఇక ఆయన సినిమాల్లో హీరో స్థాయి నుంచి పక్కకు జరిగి కీలకమైన పాత్రలలో కనిపిస్తే బెటర్ అనే కామెంట్స్ ఎక్కువగానే వచ్చాయి. రాజశేఖర్ కూడా ఎంతో కాలంగా సన్ ఆఫ్ సత్యమూర్తి లాంటి సినిమాల్లో ఉపేంద్ర చేసినటువంటి రోల్స్ చేయాలని అనుకుంటున్నాడు. కానీ ఆ రూట్లో కూడా రాజశేఖర్ కు సరైన అవకాశాలు రావడం లేదు. ఇక ఇప్పుడు రాజశేఖర్ విలన్ రోల్స్ చేసేందుకు కూడా సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా ఆయన కూతురు శివాత్మిక ఒక ఇంటర్వ్యూలో తండ్రి గురించి మాట్లాడుతూ.. నితిన్ హీరోగా చేస్తున్న ఎక్స్ ట్రా ఆర్డినరి మ్యాన్ లో నాన్న గారి స్పెషల్ క్యామియో కిక్కాస్ గా ఉండబోతుంది అంటూ ఆయన కేరెక్టర్స్ కి కూడా ఓపెన్ గా ఉన్నారని చెప్పింది. అంతే కాకుండా నచ్చిన పాత్రలు వస్తే విలన్ గా కూడా చేయడానికి రెడీ గా ఉన్నారు అని శివాని తెలియజేసింది. దీన్ని బట్టి రాజశేఖర్ బలమైన విలన్ పాత్రలు వస్తే చేయడానికి ప్రిపేర్ గా ఉన్నారని చెప్పవచ్చు. సీనియర్ హీరోలు నెగిటివ్ షెడ్ ఉన్న పాత్రలు చేయడం కొత్తేమి కాదు. ఇప్పుడు జగపతిబాబు అదే రూట్లో వెళుతున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు హీరోగా కంటే విలన్ పాత్రలతోనే జగపతిబాబు మంచి ఆదాయాన్ని అందుకుంటున్నారు. ఇక ఇప్పుడు రాజశేఖర్ కాస్త ఆలోచించి విలన్ పాత్రలు సెలెక్ట్ చేసుకుంటే సినిమాల రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకునే ఛాన్స్ ఉంటుంది. ఇక రాజశేఖర్ సినిమాల్లో తన పాత్ర ఎంత బలంగా ఉందొ జాగ్రత్తగా ఆలోచించి కథలను సెలెక్ట్ చేసుకుంటే బెటర్. మరి రాబోయే రోజుల్లో రాజశేఖర్ జగపతిబాబు తరహాలో.

# ఆ స్టార్ హీరోలిద్దరు నో చెబితే ఆయనోచ్చాడు!



చియాన్ విక్రమ్ కథానాయకుడిగా గౌతమ్ మీనన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధృవ నక్షత్రం' ఎట్టకేలకు రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈనెల 24న ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఇప్పటికే గౌతమ్ మీనన్ ప్రచారం పనుల్లో నిమగ్నమయ్యాడు. రిలీజ్ కి ఇంకా పది రోజులే సమయం ఉన్నా! అసలైన స్టార్ విక్రమ్ మాత్రం ఇంకా ప్రచార బరిలోకి దిగలేదు. ఆయన మౌనం దేనికి సంకేతం? అన్నది అర్ధం కాని సందేహం. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటొచ్చింది. ఇందులో హీరోగా తొలుత విక్రమ్ ని అనుకోలేదుట. సూర్య ని హీరోగా అనుకని కథ సిద్ధం చేసినట్లు గౌతమ్ మీనన్ తెలిపాడు. ఎందుకనో సూర్య ఈ కథని రిజెక్ట్ చేసాడుట. అటుపై ఇదే స్టోరిని సూపర్ స్టార్ రజనీకాంత్ కి నెరేట్ చేసారుట. ఆయన సానుకూలంగానే చేద్దాం అన్నారుట. కానీ చివరి నిమిషంలో ఆయన కూడా చేయలేదుట. దీంతో నేరుగా విక్రమ్ ని అప్రోచ్ అవ్వడం..ఆయన ఒకే చెప్పడం పట్టాలెక్కించడం జరిగిందని తెలిపారు. అయితే ఇప్పుడు విక్రమ్ ప్రచారంలో పాల్గొనకపోవడానికి...ఆ ఇద్దరు స్టార్లు రిజెక్ట్ చేయడానికి ఏదైనా సంబంధం ఉందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రాన్ని గౌతమ్ మీనన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి తెరకెక్కించారు. సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి పూర్తిచేసే వరకూ రకరకాల సవాళ్లు ఎదుర్కున్నారు. షూటింగ్ సక్రమంగా జరగకపోవడం..అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం ఇవన్నీ ఆటంకంగానే మారాయి. ఇప్పుడు విక్రమ్ ప్రచారానికి దూరంగా ఉండటం? వెనుక కారణాలు బయటకు రావకపోవడం. ఇదంతా ఓ మిస్టరీగా ఉంది. మరి ఈ మిస్టరీకి విజయం ఒక్కటే సమాధానం చెబుతుంది. గౌతమ్ మీనన్ కొంత కాలంగా సినిమాలు డైరెక్ట్ చేయడం కంటే నటనపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న సంగతి తెలిసిందే.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.